నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 15 నవంబర్ 2023 : పేజీలు 13

## పండిట్ నెహ్రూ నవభారత నిర్మాత : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** భారతదేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, అసలు సిసలైన ప్రజాస్వామ్యవాది పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నవభారత నిర్మాత అని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆయన 134వ జయంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ నిజమైన దేశభక్తుడు, ధనిక కుటుంబంలో పుట్టి దేశం కోసం అలీపూర్, లక్నో, డెహ్రాడూన్, అల్మోరా జైలు గోడల మధ్య 9ఏళ్ల పాటు దుర్భర జీవితం గడిపారని తులసిరెడ్డి అన్నారు. 17 ఏళ్లు దేశ తొలి ప్రధానిగా నవభారత నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. బాల, బాలికలంటే నెహ్రూకు ఎంతో ఇష్టమని, అందుకే చాచా నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, చార్లెస్, రామకృష్ణ, గౌసియ, నరసింహారెడ్డి, ఉత్తన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### సహకార బ్యాంకులు ప్రారంభించిన

## కిడ్డీ బ్యాంకును వినియోగించుకోవాలి

**- కలెక్టర్ గిరీష పిఎస్**

**సహకార బ్యాంకులు గ్రామీణ ఆర్థికవ్యవస్థలో కీలకపాత్ర**

**- ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** సహకార బ్యాంకులు ప్రారంభించిన కిడ్డీ బ్యాంకు ను పిల్లలు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలనికలెక్టర్ గిరీష పిఎస్ సూచించారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాల్ నందు "భారత దేశ ఆర్థిక వ్యవస్థ ను 5 ట్రిలియన్ డాలర్‌కి పెంచడంలో సహకార సంఘాల పాత్ర" అనే థీమ్‌తో

మిగతా 2లో

### కరువును కళ్లారా చూస్తున్నాం...

# పాలకులకు రైతుల పరిస్థితి తెలియదా

**-పంట నాశనం అయ్యాక కాలువల్లో పూడికతీతలు**

**-మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి..**



**రాజుపాళెం మేజర్ న్యూస్:** త్రీవర వర్షాబావ పరిస్థితి వల్ల రైతులు నష్టపోతున్న పాలకులకు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు మంగళవారం రాజుపాళెం మండలంలో సాగైన పంటలు బీడుగా ఉన్న పొలాలను మాజీ ఎమ్మెల్యే వరద ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి రైతులు మీడియా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. రైతుల సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పగిడాల గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ కరువు పరిస్థితులు కళ్లారా కనబడుతున్న కడప జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రైతుల పరిస్థితి తెలియడం లేదన్నారు ఇక్కడి కరువు పరిస్థితులను తెలుసుకొని వారి బాగోగులకు ఏం చేస్తే సరిపోతుందో జిల్లా కలెక్టర్ ద్వారా తెలుసుకొని రైతులకు సహాయం అందించాల్సిన సీఎం ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు దేశంలోనే ఆర్థికంగా బలపడిన వారి స్థానంలో కంటే తాను ముందు ఉండాలని తపన పడటం తప్ప రైతులు గురించి పట్టించుకోవడం లేదన్నారు వర్షాలు లేక పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కాలువల్లో పూడిక తీయడం చేస్తున్నారన్నారు నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి డబ్బులు వేస్తున్నానని చెప్పడం తప్ప ఇప్పుడున్న రైతుల పరిస్థితిని పట్టించుకోవడం లేదన్నారు కడప జిల్లా మండలాలను కరువుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు రైతు బాగుంటేనే రాష్ట్ర దేశ పరిస్థితులు

మిగతా 2లో

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన

**-ఎంపీ అవినాష్ రెడ్డి**

**చక్రాయ పేట మేజర్ న్యూస్:** అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళుగా భావించి కుల మత పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సేవల అందిస్తూనే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ జగనన్న పరిపాలన కొనసాగిస్తున్నారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చక్రాయపేట మండల పరిధిలోని నేర్సుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ సచివాలయ సముదాయం రైతు భరోసా కేంద్రం వైయస్సార్ విలేజ్ క్లినిక్లను ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల భాగంగా నేర్సుపల్లి గ్రామానికి చేరుకున్నటువంటి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి గ్రామ ప్రజలు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగానికి ప్రజలకు ఆరోగ్య సేవలను మరియు విద్యకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను రూపొందించి అమలు పరచడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి మండల పరిధిలో రైతు భరోసా కేంద్రాలతో రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ విలేజ్ క్లినిక్లను మరియు నాడు నేడు లో భాగంగా అన్ని మౌలిక సదుపాయాలతో కూడినటువంటి పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా నిర్మాణాలు పునర్నిర్మాణాలు చేపట్టడం జరిగిందని,



మిగతా 2లో




# 2.0 ప్రైమ్ విధానాన్ని రద్దు చేయాలి



**పులివెందుల మేజర్ న్యూస్:** కడప జిల్లా పులివెందులలో దస్తావేజులు వ్రాసే రైటర్స్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, 2.0 ప్రైమ్ విధానాన్ని రద్దు చేయాలని, తమకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పులివెందుల పట్టణంలోని అందరూ కలిసి సబ్ రిజిస్ట్రార్ కు అందజేశారు. దీంతో పట్టణంలో ఉన్న అన్ని దస్తావేజులు వ్రాసే వారంతా తమ కార్యాలయాలను మూసివేసి ధర్నాకు దిగారు. దాదాపు 30 మంది దాకా పెన్ డౌన్ చేసి ధర్నాకు దిగడంతో రిజిస్ట్రేషన్లు కాస్తా తగ్గినట్లు కనిపించింది. ఇళ్ళ స్థలాలు, ఇల్లు, వివాహ ధృవీకరణ పత్రాలు, తదితర సేవలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో దస్తావేజులు రాసే రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్‌లకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల మండలములోని యస్.సి, యస్.టి మరియు బి.సి హాస్టల్ వార్డెన్స్ లను మంగళవారం సమావేశపరచి మండల తహసిల్దార్ మాధవ క్రిష్ణారెడ్డి మరియు అర్బన్ ఇన్స్పెక్టర్ జి.రాజు తగు సూచనలు సలహాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారము అందించడంతోపాటు వారి ఆరోగ్యము మరియు ఇతర పనులు సమకూర్చుటలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. గతంలో జిల్లాలో విద్యార్థులపట్ల జరిగిన పలు సంఘటనలను గుర్తుచేస్తూ, అటువంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**కమలాపురం మేజర్ న్యూస్:** జవహర్‌లాల్ నెహ్రూ నవంబర్ 14,1889న జన్మించారు. ఆయనకు పిల్లలంటే చాలాఇష్టం. ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుతామని పిల్లలే దేశానికి నిజమైన శక్తి, సమాజానికి పునాది అని పిల్లల పట్ల ఆయనకున్న ప్రేమ కారణంగా ఆయన పుట్టినరోజును భారతదేశంలో బాలల దినోత్సవంగా నిర్వహిస్తారని కమలాపురం లోని వెన్నెల ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్కూల్ హెడ్మాస్టర్ మాధవి, కరెస్పాండెంట్ అప్పాజీ ప్రవీణ్ విద్యార్థులకు వివరించారు. పిల్లలు దేవుడు ఒక్కటే పిల్లల చిరునవ్వులో దేవుడిని చూస్తాం, ఈ ప్రత్యేకమైన రోజున ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు, పిల్లలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భముగా పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. విద్య ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని గొప్పవారు కావాలని తెలిపారు.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకొని వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ "భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటి ప్రధానిగా పనిచేశారు జవహర్ లాల్ నెహ్రూ. ఆయన జన్మించిన రోజున బాలల దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం అందరికీ తెలిసిందే. స్వాతంత్ర్యోద్యమ కాలంలో నెహ్రూ చాలా జీవితం జైళ్లలోనే గడిపారు. నెహ్రూకి పిల్లలన్నా, గులాబీ పూవులన్నా చాలా ఇష్టం. పిల్లలను జాతి సంపదలుగా నెహ్రూ చెబుతూ ఉండేవారు. ఆయన పాలనలో దేశంలో బాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన పుట్టినరోజున మన దేశంలో బాలల పండుగ నిర్వహిస్తున్నారు"అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో బాలల దినోత్సవం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణం స్థానిక గ్రంథాలయంలో నెహ్రూ జయంతి, గ్రంథాలయవారోత్సవాల కార్యక్రమం, లైబ్రరియన్ ఆఫ్రిది ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి. ఎం.హెచ్. ఓ డాక్టర్ మార్కా రెడ్డి తో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్ కు వెళ్లి అక్కడ పిల్లలతో నవంబర్ 14 నుండి 20 వ తేది వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొనాలని తెలిపారు. పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి 20వ తేదీన విజేతలకు బహుమతులు అంద జేస్తామ్మన్నారు. ఈ కార్యక్రమంలో ఆల మూరి వెంకట స్వామి, ఖదీర్, ప్రసాద్, కె. సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన



**(మొదటి పేజీ తరువాయి)** వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రానున్న కాలంలో అభివృద్ధి సంక్షేమ సారధికి అయినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాయ పేట మండల ఇన్చార్జి వైయస్ కొండారెడ్డి మరియు మండల వైకాపా నాయకులు శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్డీ బ్యాంకును వినియోగించుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)** 70వ సహకార వారోత్సవాలను జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్, డిసిసి బ్యాంక్ చైర్మన్ ఝాన్సీ రాణి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో జరుగుతున్న 70వ సహకార వారోత్సవాలు (14 నవంబర్ నుండి 20 నవంబర్) మన జిల్లాలో జరుపుకోవడం ఆనందంగా ఉంటున్నారు. సహకార బ్యాంకులు మంచి వృద్ధి సాధించి వ్యవసాయ రంగంలో ఉండే వారికి రుణాలు ఎక్కువగా ఇచ్చి వారిని ఆదుకోవాలని సూచించారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్న పిల్లలకు బ్యాంకు ఖాతాలను తెరిచి వారికి చిన్నతనం నుంచే డబ్బు విలువను తెలియజేసే మంచి కార్యక్రమం అయిన కిడ్డీ బ్యాంక్ ను ప్రారంభిస్తున్నందుకు జిల్లా సహకార బ్యాంకు మేనేజ్మెంట్ ని అభినందించారు. గతంలో అప్పుల్లో ఉన్న బ్యాంకును లాభాలలోకి తీసుకొచ్చామని తెలిపారు. డిసిసిబి బ్యాంకులలో ఈ స్టాంపింగ్ వంటి ఎన్నో సౌకర్యాలుఉన్నాయని ప్రజలందరూ వాటిని వినియోగిం చుకోవాలని సూచించారు. డ్వాక్రా రుణాలపై అత్యంత తక్కువ వడ్డీ 8.3%కి రుణాలు ఇస్తున్న బ్యాంక్ ఒక్క కడప డీసీసీ బ్యాంక్ మాత్రమే అనిడ్వాక్రా సంఘాలు ఈ అవకాశం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న విద్యా దీవెన క్రింద, కడప డీసీసీ బ్యాంక్ లో ఖాతాలు తెరవాలి అని అన్ని శాఖలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలియచేశారు. అనంతరం అన్నమయ్య జిల్లాలో బ్యాంకు ఖాతాలు తెరిచిన కొంతమంది చిన్న పిల్లలకు వారి పేరుతో కిడ్డీ బ్యాంక్ కిట్లను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులకు ఆరోగ్య భీమా కార్డులను ఎమ్మెల్యే మరియు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం విజయ విహారి, డిసిసిబి బ్యాంకు అధికారులు, కిడ్డీ బ్యాంకు ఖాతాలు తెరిచిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు రైతుల పరిస్థితి తెలియదా

**(మొదటి పేజీ తరువాయి)** బాగుంటాయన్నారు

**రైతుల పరిస్థితిని అడిగే వారే లేరు**

కరువు పరిస్థితులను పట్టించుకునే వారే లేరని రైతులు వాపోయారు ఎప్పుడు ఇలాంటి వర్షాభావ పరిస్థితులను చూడలేదని ఈ ఏడు ఎక్కువ పంట నష్టం బీడు పొలాలుగా ఉంచుకోవాల్సి వస్తుందన్నారు మండలంలోనే అర్కటవేముల గ్రామ పొలంలో ఎక్కువగా మినుము, పెసర పంటలను సాగు చేశామని రైతులు తెలిపారు సాగు అయిన పంటలకు నీటి తడులు అందించిన ప్రయోజనం లేదన్నారు అధిక ఉష్ణోగ్రతలు పండాకు తెగులు రావడంతో దిగుబడులు రావని మిను ము మొక్కలను చూపించారు ప్రభుత్వపరంగా ఆదుకోకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ అధికారులు కూడాసాగైనా పొలాలను పరిశీలించడం గాని ఇంతవరకు రైతులతో మాట్లాడడం జరగలేదన్నారు ఇప్పటికి కూడా సాగు చేసిన పంటల నమోదు చేయలేదంటే రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు మినుము పెసర పంట సాగు చేసేందుకు విత్తనాలు రసాయనిక ఎరువులు పురుగు మందులు సాగునీటి ఖర్చులు ఎకరాకు రూ 30,000 వేల వరకు ఖర్చు చేశామన్నారు ఆ పెట్టుబ డులు కూడా రావని రైతులు తెలిపారు కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు ఇక రబీలో శనగ పంట సాగు చేద్దాం అనుకున్న పొట్టిపాడు, చిన్న శెట్టిపల్లె రైతులు కూడా తమ పరిస్థితి ఎట్లనో తెలియడం లేదు అన్నారు ఇప్పటికే బీడు పొలాల్లో రసాయనిక ఎరువులు విత్తుకొని వర్షం కోసంఎదురు చూస్తున్నామ న్నారు ఇప్పటికే ఈ పంట సాగు ఆలస్యం అవుతుంద న్నారు అక్కడే సాగుచేసిన మినుము పంట వర్షం లేక ఎండు గాలి పోవడంతో మేకలు మేస్తున్న దృశ్యాన్ని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి రైతులు చూపించారు పర్లపాడు పగిడాల గ్రామాల్లో కూడా వర్షాలు లేక కరువు పరిస్థితి నెలకొని ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు సబ్సిడీతో ప్రభుత్వం ఆయిల్ ఇంజన్లు వ్యవసాయ పనిముట్లు అందించలేదని తెలిపారు కొర్రపాడు రామచంద్రారెడ్డి సుధాకర్ రెడ్డి నరసింహారెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

# దొరసాని పల్లెలో రాష్ట్రానికి జగన్ మళ్ళీ సీఎం కావాలి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మంగళవారం మండలంలోని దొరసానిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి అభివృద్ధి గురించి ఏ పథకం ద్వారా ఎంత లబ్ది చే కురింది క్లుప్తంగా వివరించి దొరసానిపల్లె నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ ప్రొద్దుటూరు పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, జెడ్పిటిసి జైష్టది శారద, సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ మునివర, ఎంపీటీసీ పందిటి మేరీ, వైఎస్ సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వైసీపీ నాయకులు పాతకోట బలరాం రెడ్డి, పునరుద్రా రెడ్డి, చిన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు పాల్గొన్నారు.






# లింగాల మండలంలో గ్రంథాలయ వార్షికోత్సవాలు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో గ్రంథాలయ వార్షికోత్సవాలు మొదటి రోజున నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే గ్రంథాలయ అధికారిజయమ్మ, ఉపాధ్యాయులు హెచ్ఎం పద్మావతి, మరియు ఎగువ లింగాల హెచ్ఎం ఉమాదేవి,మరియు,ఉపాధ్యాయులు రామిరెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి,విద్యార్థులు,కలిసి ర్యాలీగా పాల్గొన్నారు విద్యార్థినీ విద్యార్థులకు దేశ నాయకుల వేషధారణలతో విద్యార్థులు దేశ నాయకుల గురించి ప్రజలకు వివరించారు. అలాగే విద్యార్థులకు గ్రంథాలయ వార్షికోత్సవాల గురించి వివరించారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచామన్నారు. ఈ కార్యక్రమంలోలింగాల సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం)వేడుకలు పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం ప్రాథమిక పాఠశాల లో మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ శ్రీ వరప్రసాద్, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్ర మౌళి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు.ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు కేవలం చదువుకే అంకితం కాకుండా దేశభవిష్యత్తుకు మార్చే టట్లు గా ఎదగాలి అన్నారు.మంచి విద్యతోపాటు మంచి నడవడికను కూడా విద్యార్థులు అలవాటు చేసుకున్నప్పుడే మంచి పౌరులుగా రాణించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షు డు వెంకట్ నాథ్ రెడ్డి, హెచ్ఎం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సౌజన్య, ప్రమీల, శశికళ,ఉష,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## చాచాజీ నెహ్రూ జీవితం విద్యార్థులకు ఆదర్శం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలని మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి జ్ఞానోదయ హైస్కూల్ కరెస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు,లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,లయన్ మహేష్,లయన్ సురేష్,లయన్ బాబులాల్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా రేపటి భావిభారత పౌరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిష్యత్తు దాగివుందని పేర్కొన్నారు.బావి భారత నిర్మాతల కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.కామకోటి ప్రసాదరావు మాట్లాడుతూ నేటి మన ఆలోచన,ఆచరణ రేపటి సమాజానికి మార్గదర్శకం కావాలని,ఉత్తమమైన సమాజాన్ని అందించేందుకు అందరం కలసికట్టుగా ముందుకు సాగుదామన్నారు.బాలలందరికీ శుభాశీస్సులు తెలిపారు.అనంతరం వరల్డ్ డయాబెటిస్ డేని పురస్కరించుకొని జ్ఞానోదయ హైస్కూల్ మరియు లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ నిర్వహించడం జరిగింది.మంగళవారం స్థానిక ప్రశాంత నగర్ తో పాటు పట్టణ పురవీధుల్లో ప్లే కార్డులు,నినాదాలతో ప్రదర్శన ముందుకు సాగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమ కిట్స్ పంపిణీ



**పులివెందుల మేజర్ న్యూస్:** నేటి నుంచి బాకరపురం సచివాలయం పరిధిలో జరగబోయే "ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలంటే " కార్యక్రమానికి సంబంధించి సచివాలయ కన్వీనర్ లకు , గృహ సారధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన జేసీయస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ , తదుపరి గృహ సారథులు కు మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాదు మరియు పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా కిట్స్ పంపిణీ చేయడం జరిగింది...కార్యక్రమంలో కౌన్సిలర్ లు రాజశేఖర్ రెడ్డి, గండి రాము ,కో ఆప్షన్ చంద్ర మౌళి ,సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా 70వ అఖిలభారత సహకార వారోత్సవాలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు నందు 70వ అఖిలభారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారము సహకార సొసైటీ కార్యాలయం నందు సొసైటీ చైర్మన్ ఇరగం రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 70వ జాతీయ వారోత్సవాలు 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ డైరెక్టర్ కానాల ఓబుల కొండారెడ్డి, కే డి సి సి బి బ్రాంచ్ మేనేజర్ కొణతల రవీంద్రారెడ్డి, సూపర్వైజర్ పి శివ మోహన్, ప్రాథమిక సంఘం సొసైటీ సీఈవో రామమోహన్ మరియు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన వేముల ఎంపీపీ

**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో మంగళవారం నుంచి చేపట్టిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,స్థానిక వేముల సర్పంచ్ సాకె రామంజనమ్మ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ హాజర్ అయ్యారు. ఈ సందర్భంగా ముందుగా భారతమొదటి ప్రధానమంత్రి అయినటువంటి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు ను వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ తెలిపారు.అలాగే జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూ గారికి పిల్లలు అంటే చాలా ఇష్టం అని, నెహ్రూ పుట్టినరోజు రోజు నవంబర్ 14 బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నము. అంతే కాకుండా బాలల దినోత్సవం రోజునే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.వేముల శాఖ గ్రంథాలయ అధికారి నారుబోయిన గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ నవంబర్ 14వ తేదీ నుండి 20 వరకు జరిగే 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను



ప్రతి ఒక్కరూ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు విజయవంతం చేయాలని, గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ పిల్లల నుండి పెద్దల వరకు ఖాళీ సమయంలో గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన, చిత్రలేఖనం,వ్యాసరచన, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు 20వ తేదీన బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మండి మా ఫిర, ఉప సర్పంచ్ జర్రియ ఉపాధ్యాయురాలు జ్యోతి, గౌరీ పాఠకులు మహమ్మద్ వలి, హుస్సేన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటీ ద్వారా తక్కువ వడ్డీకే రైతు రుణాలు

**సిద్దవటం మేజర్ న్యూస్:** వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా తక్కువ వడ్డీకే రైతు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని సింగల్ అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ కుమార్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార పరపతి సంఘాల ద్వారా భూమిని బట్టి ఒక వ్యక్తికి ఎనిమిది లక్షల వరకు గరిష్ఠంగా రుణాలు మంజూరు చేస్తామన్నారు. అలాగే బంగారు నగలపై రుణాలు, చిరు వ్యాపారులకు రుణాలు వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిసిసి బ్యాంకు మేనేజర్ సుచిత్ర మాట్లాడుతూ డీసీసీ బ్యాంకు ద్వారా వ్యక్తిగత రుణాలు విద్యార్థుల ఉన్నత చదువులకు రుణాలు, ఎస్.హెచ్.జి గ్రూపులకు రుణాలు, చిరు వ్యాపారులకు, గృహ రుణాలు, వాహనాలకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అన్ని బ్యాంకుల కంటే



ఎక్కువ మొత్తంలో సిద్దవటం బ్రాంచ్ రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలు కావలసిన రైతులు భూమి అర్హతలను బట్టి దాదాపు 40 లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం సిద్దవటం బ్రాహ్మణ వీధిలోని శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులకు జీరో ఖాతాలు తెరిచి నగదును ఎలా పొదుపు చేసుకోవాలో వివరించామన్నారు. అసిస్టెంట్ మేనేజర్ వెంకటసుబ్బమ్మ, సూపర్వైజర్ రాజశేఖర్, సిద్దవటం, అట్లూరు సీఈవోలు షుకూర్, గురయ్య, డైరెక్టర్ పుల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కందిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** కందిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందవచ్చు అని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పీరు సాహెబ్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకాంత్ లు పేర్కొన్నారు. మంగళవారం దిన్నెపాడు పంచాయతీలోని పర్వత రెడ్డి గారి పల్లి గ్రామాలలో కంది పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కంది మొగ్గ దశలో ఉన్నప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. కందిలో ఎక్కువగా శనగపచ్చ పురుగు మొదట దశలో లార్వాను గుర్తించాలన్నారు. దీని నివారణకు నవలురాన్ పిచికారి చేయాలన్నారు.అలాగే కందిలో అక్కడక్కడ వెర్రి తెగులు సోకిన మొక్కలు గమనించి వాటిని వేరు చేయాలన్నారు. అనంతరం దిన్నపాడు ఆర్బికె కేంద్రాన్ని పరిశీలించి ఎరువులు, రికార్డులు పరిశీలించారు. అనంతరం మామిడి రైతులతో సమావేశం నిర్వహించారు. నవంబర్ డిసెంబర్ మాసాలలో మామిడిలో చేపట్టిన చర్యలు గురించి వివరించారు. తేనెమంచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్బికె వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్ రైతులు పాల్గొన్నారు





## నేటి బాలలే రేపటి పౌరులు

**- ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా**

**వేంపల్లె మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి తరాల భావిభారత పౌరులని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా మంగళవారం స్థానిక ఉర్దూ హైస్కూల్ లో విద్యార్థులకు ఆయన చాక్లెట్లు పంచిపెట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందుకు అనుగుణంగా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలన్నారు. అలాగే దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పండిట్ నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేశారు. అంతేకాకుండా విద్యాబోధన, భోజనం, త్రాగునీరు తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు ముజాహిదీన్, ఫాజ్, ఆప్ నేతలు పీరుబాషా, సిరాజ్, మౌలాలి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
15 నవంబర్ 2023

## ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం ఒకటి సచివాలయం వద్ద ఆంధ్ర రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అన్న కార్యక్రమం సర్పంచి చిత్తా రవి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆప్కాస్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల వైస్ ఎంపీపీ సి భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి లు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను వాలంటరీ వ్యవస్థను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసి పరిపాలన గ్రామ గ్రామానికి ఇంటింటికి అందజేస్తున్న జగన్ మళ్లీ ఆంధ్ర రాష్ట్రానికి కావాలి అని, అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తున్న జగనే రాష్ట్రానికి మళ్లీ మళ్లీ కావాలని తెలియజేశారు. రంగసముద్రం సచివాలయం ఒకటి కు సంబంధించి ఈ నాలుగున్నర సంవత్సరంలో రమారమి 36 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని దళారులు లేకుండా కమిషన్లు లేకుండా లంచాలు లేకుండా ప్రజల అకౌంట్లోకి సంక్షేమం చేరుతోందని అందుకోసం ఏపీకి జగన్ మోహన్ రెడ్డి కావాలని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన సామాగ్రిని గృహసారథులకు వాలంటీర్లకు కన్వీనర్లకు అందజేసి వారికి విధివిధానాలను తెలియజేశారు. స్టేట్ బ్యాంకు దగ్గరగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి జెండాను ఎగురవేసి హర్షధ్వానాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు కల్వకురి రమణ, మహబూబ్ పీరా, జల్లి చంద్రారాయుడు, వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, వైస్ సర్పంచి రుద్రవరం ప్రసాద్, , చాపాటి నారాయణరెడ్డి, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## ఐసిహెచ్ ఆముదరకంపై క్షేత్ర పరిశీలన

**కె.వి పల్లి మేజర్ న్యూస్:**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం తిరుపతి కెవికె కలికిరి వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా కె.వి పల్లి మండలం లోని గ్యారంపల్లి గ్రామంలోని శెట్టిపల్లి వేణుగోపాల్ రెడ్డి పొలంలో మంగళవారం ఐ సి హెచ్ 5 క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి రమణ మాట్లాడుతూ తీవ్రమైన బెట్టు నెలకొన్న ఈ ఖరీఫ్ సీజన్లో ప్రయోగాత్మకంగా ఆముద సుంకర పంటను పండించి ఎదుగుదలలో ఒక్కొక్క కంకి 40 నుండి 65 సెంటీమీటర్ల గెల వేయడం ఆనందదాయకమని వచ్చే ఖరీఫ్ సీజన్లో మరింత మంది రైతులు ఈ ఆముదం పంటను వేయడానికి సహకారం అందిస్తామని ప్రస్తుతం కిలో విత్తనానికి మార్కెట్లో 50 నుండి 55 పలుకుతుందని ఖర్చులన్నీ పోను ఎకరాకు 30 వేల రూపాయలు మిగులుతుందని అన్నారు అనంతపురం వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్త పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆముదం పంట యొక్క లక్షణాలు మెలుకుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రమణ రావు ఏవో లు శ్రావణి కరుణాకర్ రెడ్డి శాస్త్రవేత్తలు బాల హుస్సేన్ రెడ్డి సోమశేఖర్ బాబు సర్పంచ్ రెడ్డప్ప ఎంపీటీసీ సూర్యనారాయణ రెడ్డి కొత్తపల్లి గ్యారంపల్లి అభ్యుదయ రైతులు ముంగర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి



**చిన్నమండెం మేజర్ న్యూస్:** జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న జెడ్ పి మాజీ వైస్ ఛైర్మన్ దేవనాథ్ రెడ్డి చిన్నమండెం-కేశవపురం(దేవలంపేట) మండలంలోని కేశపురం గ్రామ సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న జెడ్ పి మాజీ వైస్ ఛైర్మన్ దేవనాథ్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,ఎంపీడీఓ దివ్య,పంచాయితీ సేకరేటరీ పద్మావతిలు దేవనాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందలంటే సీఎం జగన్ మళ్లీ సీఎం ను చేయాలి కేశపురం గ్రామంలో జగనన్న పథకాలు లబ్ధిదారులు 1007 మందికి గాను 21,9,96,908 కోట్లు మన సీఎం జగన్ మోహన్ రెడ్డి కె సాధ్యం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు నీరంజన్ రెడ్డి, ఎంపిటీసీలు రెడ్డెప్ప, వెంకటప్ప నాయుడు,సర్పంచు సుధాకర్, జిల్లా విజిలేన్స్ కమీటీ నెంబర్ చుక్క అంజనప్ప, వైసీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి,రామంజులు రెడ్డి,అనంద్ రెడ్డి,శివా రెడ్డి,సుధాకర్ రెడ్డి,దశరథ,మల్లి కార్జున, ఖాజా మోదీన్, ప్రభాకర్ రెడ్డి,నరసింహా రెడ్డి, సీతా పతి రెడ్డి,సచివాలయ కన్వీనర్ లు,గృహ సారథులు,గ్రామ వలేంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



**చక్రాయ పేట మేజర్ న్యూస్:** చక్రాయ పేట మండలం గండి క్షేత్రం శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం మహోత్సవాలలో వాలంటీర్లుగా ఉత్తమ సేవలదించిన ఇడుపులపాయ ఐఐఐటికి చెందిన 800 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ శ్రీమతి సంధ్యా రాణిని, ఎం ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ మధుసూదన్ ని, ఆర్గనైజర్ తుపాకుల ప్రసాద్ తదితరులను దుశ్శాలువ, మెమెంటోలతో సత్కరించడం జరిగిందిలి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవచ్చు

### -జడ్పిటిసి పద్మజా లోకవర్ధన్



**కలికిరి మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలతో ప్రతి ఒక్కరూ విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవచ్చునని జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్ తెలిపారు. మంగళవారం శాఖ గ్రంథాలయం లో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభవేడుకలు గ్రంథాలయ అధికారి విజయ కుమార్ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పిటిసి పద్మజా లోక వర్ధన్,ఎంపీపీ నూర్జహాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధాలయాలు ఆధునిక దేవలయాలని, విజ్ఞాన భాండాగారాలని అన్నారు. దేశం మొత్తం గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించడం చాలా శుభపరిణామం అని, అందరు విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు కోరారు. "చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకం కొనుకోవాలని" విద్యార్థులకు పుస్తకం విలువను తెలియజేశారు. ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. సచివాలయాలలో ఒకొక్క డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయుటకు 16 లక్షలు వ్యయాన్ని చేస్తుందని గుర్తు చేశారు. ఎంపీపీ పాఠశాల ప్రదానోపాధ్యాయుడు మురాషా మాట్లాడుతూ గ్రంథాలయాలను దేశనాయుకులు సైతం ఉపయోగించుకుని మనకు స్వాతంత్ర్యం సంపాదించారని అన్నారు. గాంధీజి ని ఒకరు కోటి రుపాయలుంటే నువ్వు ఏమిచేస్తావు అని అడిగితే ఇంకేముంది ఒక గ్రంధాలయంను నిర్మిస్తానన్నారని గుర్తుచేశారు. విద్యార్థులు బాల్యంలోనే పుస్తకం పై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు సరైన మార్గం గ్రంధాలయాలు చూపుతాయని అన్నారు. అనంతరం వారు నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వారోత్సవాలు 15 న పుస్తక ప్రదర్శన ఏర్పాటు,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట,17 న కవిసమ్మేళనం రచయితల సందేశాలు,18న పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహణ,19న దిశ చట్టం మరియు సాధికారికతపై చర్చ, 20 న డిజిటల్ గ్రంధాలయాలపై విద్యార్థులకు అవగాహన, జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు జరుగుతాయని తెలిపారు. జిల్లాపరిషత్ బాలికల పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు, గ్రంధాలయ సిబ్బంది హాజరయ్యారు.

## కార్తీక మాసం మహత్యం

**పులివెందుల మేజర్ న్యూస్:** ఒకరోజు నైమిశారణ్యంలో శౌనకాది మహామునులు కలిసి గురుతుల్యు లైన సూతమహర్షితో ఇలా కోరారు"ఓ మహాత్మా మీ ద్వారా ఎన్నో పురాణేతిహాసాలను, వేదవేదాంగాల రహస్యాలను గ్రహించాము. కార్తీక మాసం మహత్యాన్ని కూడా వివరించండి. ఆ మాసం పవిత్రత , కార్తీకపురాణ ఫలితాలను కూడా వివరించండి.." అని కోరారు. శౌనకాది మహామునుల కోరికను మన్నించిన సూతమహర్షి ఇలా అంటున్నాడు "ఓ మునిపుంగవు లారా ఒకప్పుడు ఇదే కోరికను త్రిలోకసంచారి అయిన నారద మహాముని బ్రహ్మదేవుడిని కోరాడు. అప్పుడు బ్రహ్మదేవుడు అతనికి ఈ పురాణ విశేషాలను వివరించారు. అదే సమయంలో లక్ష్మీదేవికి శ్రీ మహావిష్ణువు , పార్వతీదేవికి పరమశివుడు ఈ పురాణాన్ని వివరించారు. అలాంటి పరమ పవిత్రమైన పురాణాన్ని మీకు వివరిస్తాను. ఈ కథను వినడం వల్ల మానవులకు ధర్మార్థాలు ప్రాప్తిస్తాయి. ఈ పురాణగాథను విన్నంతనే ఇహలోకంలో, పరలోకంలో సకలైశ్వర్యములు పొందగలరు. కాబట్టి శ్రద్ధగా వినండి" అని చెప్పసాగాడు. పూర్వం ఒకరోజు పార్వతి పరమేశ్వరులు ఆకాశమార్గంలో విహరిస్తుండగా పార్వతి దేవి పరమశివుడితో"ప్రాణేశ్వరా సకల ఐశ్వర్యాలను కలుగజేసి, మానవులంతా కులమత తారతమ్యం లేకుండా, వర్ణభేదాలు లేకుండా ఆచరించే వ్రతమేదైనా ఉంటే వివరించండి" అని కోరింది.అంతట పరమశివుడు ఆమె వైపు చిరునవ్వుతో చూసి ఇలా చెబుతున్నాడు "దేవీ ! నీవు అడిగే వ్రతమొక్కటి ఉంది. అది స్కంధపురాణంలో ఉపపురాణంగా విరాజిల్లుతోంది. దానిని వశిష్ట మహాముని మిథిలాపురాధీశుడైన జనక మహారాజుకు వివరించారు. అటు మిథిలానగరం వైపు చూడు" అని ఆ దిశగా చూపించాడు. మిథిలానగరంలో వశిష్టుడి రాకకు జనకమహారాజు హర్షం వ్యక్తం చేస్తూ అర్ఘ్యపాద్యాలతో సత్కరించారు. ఆపై కాళ్లు కడిగి, ఆ నీటిని తన తలపై జల్లుకుని ఇలా అడుగుతున్నాడు"ఓ మహామునివర్యా మీ రాకవల్ల నేను, నా శరీరం, నా దేశం, ప్రజలు పవిత్రులమయ్యాము. మీ పాద ధూళితో నా దేశం పవిత్రమైంది. మీరు ఇక్కడకు రావడానికి కారణమేమిటి ?" అని కోరగా వశిష్ట మహాముని ఇలా చెబుతున్నాడు"జనక మహారాజ! నేనొక మహాయజ్ఞము చేయాలని నిర్ణయించాను. అందుకు కావాల్సిన ధన, సైన్య సహాయానికి నిన్ను కోరాలని వచ్చాను" అని తాను వచ్చిన కార్యాన్ని వివరించారు. దీనికి జనకుడు"మునిపుంగవా అలాగే ఇస్తాను. స్వీకరించండి. కానీ, ఎంతో కాలంగా నాకొక సందేహమున్నది. మీలాంటి దైవజ్ఞులైనవారిని అడిగి సంశయం తీర్చుకోవాలని అనుకునేవాడిని. నా అదృష్టం కొద్దీ ఈ అవకాశం దొరికింది. ఏడాదిలోని మాసాలన్నింట్లో కార్తీక మాసమే ఎందుకు పరమ పవిత్రమైనది ? ఈ నెల గొప్పదనమేమిటి? కార్తీక మహత్యాన్ని నాకు వివరిస్తారా?" అని ప్రార్థించారు. వశిష్ట మహాముని చిరునవ్వు నవ్వి"రాజ ! తప్పక నీ సందేహాన్ని తీర్చగలను. నేను చెప్పబోయే వ్రతకథ సకలమానవాళి ఆచరించదగినది. సకల పాపాలను హరించేది. ఈ కార్తీకమాసం హరిహర స్వరూపం. ఈ నెలలో ఆచరించే వ్రతఫలితం ఇదీ అని చెప్పలేం. వినడానికి కూడా ఆనందదాయకమైనది. అంతేకాదు ఈ కార్తీక మాస కథను విన్నవారు కూడా నరక బాధలు లేకుండా ఈలోకంలోనూ, పరలోకంలోనూ సౌఖ్యంగా ఉంటారు. నీలాంటి సర్వజ్ఞులు ఈ కథను గురించి అడిగి తెలుసుకోవడం శుభప్రదం. శ్రద్ధగా ఆలకించు" అని చెప్పసాగాడు. కార్తీక వ్రత విధానం"ఓ జనక మహారాజా ! ఎవరైనా, ఏ వయసువారైనా పేద-ధనిక, తరతమ తారతమ్యాలు లేకుండా కార్తీక మాస వ్రతం ఆచరించవచ్చు. సూర్యభగవానుడు తులారాశిలో ఉండగా వేకువ జామున లేచి, కాలకృత్యాలు తీర్చుకుని, స్నానమాచరించి, దానధర్మాలు, దేవతాపూజలు చేసినట్లయితే దానివల్ల అనన్యమైన పుణ్యఫలితాన్ని పొందగలరు. కార్తీకమాసం ప్రారంభం నుంచి ఇలా చేస్తూ విష్ణుసహస్రనామార్చన, శివలింగార్చన ఆచరిస్తూ ఉండాలి. ముందుగా కార్తీక మాసానికి అధిదేవత అయిన దామోదరుడికి నమస్కారం చేయాలి. 'ఓ దామోదర నేను చేసే కార్తీక మాస వ్రతానికి ఎలాంటి ఆటంకం రానీయక నన్ను కాపాడు' అని ధ్యానించి ప్రారంభించాలి" అని వివరించారు.

వ్రతవిధానం గురించి చెబుతూ"ఓ రాజా! ఈ వ్రతాన్ని ఆచరించే రోజుల్లో సూర్యోదయానికి ముందే నిద్రలేచి, కాలకృత్యాలు తీర్చుకుని, నదికిపోయి, స్నానమాచరించి గంగకు, శ్రీమన్నారయణ, పరమేశ్వరులకు, భైరవుడికి నమస్కరించి సంకల్పం చేసుకోవాలి. ఆతర్వాత నీటిలో మునిగి, సూర్యభగవానుడికి అర్ఘ్యపాదాలను సమర్పించి, పితృదేవతలకు క్రమప్రకారం తర్పణలు చేయాలి. గట్టుపై మూడు దోసిళ్ల నీరుపోయాలి. ఈ కార్తీక మాసంలో పుణ్య నదులైన గంగా, గోదావరి, కృష్ణ, కావేరీ, తుంగభద్ర, యుమన తదితర నదుల్లో ఏ ఒక్కనదిలోనైనా స్నానం చేసినట్లయితే గొప్ప ఫలితం లభిస్తుంది. తడిబట్టలువీడి మడిబట్టలు కట్టుకొని, శ్రీ మహావిష్ణువుకు ఇష్టమైన పూలను తానే స్వయంగాకోసి తీసుకొచ్చి, నిత్యధూప, దీప, నైవేద్యాలతో భగవంతుని పూజచేయాలి. గంధము తీసి, భగవంతునికి సమర్పించి, తానూ బొట్టు పెట్టుకోవాలి. ఆ తర్వాత అతిథిని పూజించి, వారికి ప్రసాదం పెట్టి, తన ఇంటివద్దగానీ, దేవాలయంలోగానీ, రావిచెట్టు మొదటగానీ కూర్చొని కార్తీకపురాణం చదవాలి. ఆ సాయంకాలం సంధ్యావందనం చేసి, శివాలయంలోగానీ, విష్ణు ఆలయంలోగానీ, తులసికోట వద్దగానీ , దీపారాధన చేసి, శక్తిని బట్టి నైవేద్యం తయారు చేసి, స్వామికి నివేదించాలి. అందరికీ పంచి, తానూ భుజించాలి. తర్వాతిరోజు మృష్టాన్నంతో భూతతృప్తిచేయాలి. ఈ విధంగా వ్రతం చేసిన మహిళలు, మగవారు గతంలో, గతజన్మలో చేసిన పాపాలు, ప్రస్తుత జన్మలో చేసిన పాపాలను పోగొట్టుకుని మోక్షాన్ని పొందుతారు. ఈ వ్రతం చేయడానికి అవకాశం లేనివారు, వీలు పడనివారు వ్రతాన్ని చూసినా, వ్రతం చేసినవారికి నమస్కరించినా వారికి కూడా సమాన ఫలితం వస్తుంది.

# ఘనంగా ప్రారంభమైన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప నగరంలోని కొండాయపల్లిలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ.వై. రాఘవ రెడ్డిజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ తల్.ఉషారాణి జాతీయ జండా ఆవిష్కరించి ప్రారంభించారు .జ్యోతి ప్రజ్వలన తో బాలల దినోత్సవ కార్యక్రమం లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ,పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య , ఆంధ్ర తిలక్ గాడి చర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. తదనంతరం గ్రంథాలయ చైర్పర్సన్ ఉషారాణి అధ్యక్షతన ప్రారంభ సభను ప్రారంభించబడినది. ఈనాటి ఈ గ్రంథాలయాల ఔన్నత్యానికి నాటి గ్రంథాలయ ఉద్యమ నాయకులకు కృషి మరువలేనిదని కొనియాడారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడునని ఈ కార్యక్రమాలలో నగరంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులను ఇన్వాల్వ్ చేయవలసిందిగా కోరినారు. నేటి టెక్నాలజీ యుగంలో పిల్లలు సెల్ ఫోన్ లకు బానిసలై పుస్తక పఠనానికి దూరమవుతున్నారని దీనిని అధిగమించుటకు గ్రంథాలయం వివిధ కార్యక్రమాల ద్వారా పిల్లలను గ్రంథాలయానికి రప్పించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నదని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు గమనించి విద్యార్థులను గ్రంథాలయాలకు పంపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ.వై.రాఘవ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం విజయవంతమవుటలో ఆనాడు గ్రంథాలయాలు కీలక పాత్ర వహించాయని అదే విధంగా అక్షర జ్ఞానాన్ని నింపుటలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలకపాత్ర వహించాయని నేడు కూడా విద్యార్థులను విజ్ఞానం వైపు నడిపించుటకు వివిధ రకాల కొత్త కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాయని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని గ్రంథాలయాల బాట పట్టాలని తెలియజేశారు.సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్ర గ్రంథాలయాలు పుస్తక భాండాగారాలు అన్నారు. విద్యార్థులు సర్వతో ముఖ్యా అభివృద్ధి కోసం, సమగ్ర మూర్తిమత్వాన్ని పెంపొందించు కొనుటకు గ్రంథాలయాల ద్వారా పఠనాశక్తి పెంపొందించుకోవాలని అన్నారు.ఆరవ డివిజన్ కార్పొరేటర్ శ్రీ.ఇ. నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం గ్రంథాలయాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శియన్ అమీరుద్దీన్ గ్రంథాలయ అధికారులు పవన్ కుమార్ ,బాబ్జి, సురేష్, నవాబ్,మరియు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు దేవత్తం, రిసోర్స్ పర్సన్స్ రంగనాయకులు, సమీర్ భాష, పుష్పరాజు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉమ్మడి జిల్లా పర్యటన భాగంగా గ్రంథాలయ చైర్మన్ ఉషారాణి కలిసి, 56 వ గ్రంథాలయ వారోత్సవాలను సీఎం చేతుల మీదుగా ప్రారబించినప్పటి నుండి ప్రతి గ్రంథాలయాలలోమంగళవారం ప్రారంభించారు. అందులో భాగంగా యర్రగుంట్ల శాఖ గ్రంథాలయం లో రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం వారు పిల్లలతో నెహ్రూ సేవల గురించి ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. పిల్లలు బాగా చదువుకొని మంచి విద్యావంతులై మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.



**– దువ్వూరు సర్పంచ్ చెన్న రాయుడు**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే ఆ విద్యార్థి ఉన్నత చదువులకు వెళతారని దువ్వూరు గ్రామ సర్పంచ్ దండు చెన్నరాయుడు పేర్కొన్నారు. మంగళవారము నెహ్రూ జయంతి సందర్భంగా దువ్వూరు శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలునిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ చెన్నరాయుడు, గ్రంథాలయ అధికారి శ్రీనివాస రావు, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ చెన్నారాయుడు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల సెలవుల సమయంలో గ్రంథాలయానికివచ్చిపాఠ్యపుస్తకాలు, నవలలు, బాలమిత్రలు, న్యూస్ పేపర్లు, చదివి జ్ఞాపకశక్తిని పెంచుకోవాలని సూచించారు. అలాగే స్వాతంత్ర సమర యోధులజీవితచరిత్రపుస్తకాలను కూడా చదవాలని ఆయనతెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిశ్రీనివాసరావుపాఠకులు ,ప్రజలు పాల్గొన్నారు.



**– ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ,ఎంపీడీవో**

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కురబలకోట శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కురబలకోట ఎంపీపీ దస్తగిరి,ఎంపీడిఓ హరి నారాయణలు హాజరయ్యారు.ముందుగా వీరి చేతుల మీదగా సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారోత్సవాలలో భాగంగా తొలిరోజైన మంగళవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జనకు నిలయాలని,ఖాళీ సమయం దొరికినప్పుడు విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు వారం రోజులు పాటు జరుగుతాయని,ప్రతిరోజు ఏదో ఒక అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈనెల 20వ తేదీన ముగింపు కార్యక్రమంనిర్వహించడంజరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయురాలు నాగమణిఇతరఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దవటం లోని గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించామని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగానే నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని ఆయన నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఈనెల 14 వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగునన్నారు. గ్రంథాలయంలో పుస్తక పఠనం చేసేవారు చాలమంది ఉన్నారన్నారు. గ్రంథాలయంలో కథల పుస్తకాలు, నవలు, పోటీ పరీక్షల కొరకు పుస్తకాలు వంటివి ఉన్నాయన్నారు. వీటిని విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రంథాల అధికారిణి లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు వకృత్వపు పోటీలు, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటుగా కన్సలేషన్ బహుమతులను కూడా గ్రంథాలయంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు అందరూ ఈ వారోత్సవాల్లో పాల్గొన్నాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రామలింగరాజు, బి. హరికొండయ్య, ఆనంద్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు శాఖ గ్రంథాలయంలో 56 వ వారోత్సవాలు ప్రారంభమైనవి అని గ్రంథాలయం అధికారిని వెంకటేశ్వరమ్మ తెలిపారు, వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు బాలల దినోత్సవం సందర్భంగా హెడ్మాస్టర్ ఎం శ్రీనివాసులు భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఆవిష్కరించారు, 25 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, పిల్లలకు బాలల దినోత్సవం గురించివివరించారు, అనంతరం వచ్చిన పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు,



# 2024 సంవత్సరంలో మళ్లీ జగన్ మోహన్ రెడ్డి నే సీఎం

**– సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి**



దువ్వూరు, మేజర్‌న్యూస్ : రాబోవు సాధారణఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ,ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం దువ్వూరు 2 సచివాలయం లో 2024 సంవత్సరంలో మల్లి ఎందుకు జగనే ముఖ్యమంత్రికావాలనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, కానాల జయ చంద్రా రెడ్డి లు మాట్లాడుతూ వాలంటీర్లకు ,గృహసారథులకు 2014లో చంద్రబాబు హామీలు చెప్పి ఎన్నినెరవేర్చాడు. అలాగే 2019లో మన జగన్ మోహన్ రెడ్డి చెప్పిన హామీలు ఎన్ని నెరవేర్చారు. దువ్వూరు సచివాలయ పరిధిలోని ఎంత అభివృద్ధి కార్యక్రమల కొరకు ఎంత నిధులు, సంక్షేమ పథకాలకు ఎంత నిధులు మంజూరు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వివరించారు. అలాగే మరిన్ని కార్యక్రమాల గురించి సవివరంగా చెబుతూ వాలంటీర్లు, గృహ సారధులు ప్రతిరోజు ఒక్కొక్క వాలంటీరు 10 గృహాలకు, తిరుగుతూ ఈ కార్యక్రమాన్ని సవివరంగా చెబుతూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అదేశాలమేరకు ఆదేశించడం జరిగింది. రాష్ట్రంలో సస్యశ్యామలంగా వుండే పరిపాలన విధానం పై టీడీపి నాయకులు ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు చెన్నారాయుడు, వైకాపా మండల అధ్యక్షులు చిరాకి మహబూబ్ షరీఫ్, యెమిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి,వైయస్సార్ సిపి నాయకులు,గృహసారధులు, వాలంటీర్స్ ,తదితరులు పాల్గొన్నారు.



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని 36 వ డివిజన్‌లో సాయి పేటలో హరిజనవాడ లో కడప నియోజకవర్గ ఇంఛార్జి ఆర్.మాధవి “బాబు షూరుటీ భవిష్యత్తుకు గ్యారెంటీ” కరపత్రాలు పంచుతూ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి ,హరిప్రసాద్ ఆర్.మాధవి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెల్సుకున్నారు.పథకాల గురించి ప్రజలకు వివరించారు.వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని అన్నారు.పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం తెలుగుదేశం ప్రభుత్వంలో నే మహిళలకు న్యాయం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఫరూఖ్,ఇమ్రాన్, జమీల్,జహంగీర్,శివ రెడ్డి , ఆచారి,టిడిపి నాయకులు, కార్యకర్తల,ప్రజలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమం

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని త్యాగరాజ కాలనీలో ఎం.వి.ఆర్ గ్రూప్ వృత్తిబడి చేతివృత్తుల శిక్షణాలయం వారి సహకారంతో సంఘమిత్ర సంఘం వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ పార్టీ 18 వ వార్డు ఇన్చార్జి మాచుపల్లి రజినీకాంత్ కౌన్సిలర్ వెంకటసుబ్బమ్మ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సంఘమిత్ర సంఘం వ్యవస్థాపకుడు సద్దుల పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎం విఆర్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో గ్రూప్ ఆఫ్ ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్ స్కేల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో వేలమంది మహిళలకు శిక్షణకార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలకు చేయూతన అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**బద్వేలు రూరల్ మేజర్ న్యూస్ :** బద్వేలు పట్టణం పప్పుల వీధి నందుగల ప్రభుత్వ గ్రంథాలయ శాఖలో భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి శ్రీపండిట్‌జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం లైబ్రేరియన్ వడ్డెపోగు లక్ష్మిదేవి ఆధ్వర్యాన ఘనంగా జరుపుకున్నారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ మొట్టమొదటి ప్రధానిగా భారతదేశానికి సేవలందించిన పండిట్ జవహర్లాల్ నెహ్రూకి బాల బాలికలు అన్నా గులాబీలు అన్నా మహా ఇష్టమని అన్నారు. అమాయకమైన చూపులు, అందమైన నవ్వులు, స్వార్థం లేని మనసు, కల్మషం లేని మాటలు బాలల స్వంతం అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా దేశమంతటా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఏ. సత్తార్ మాట్లాడుతూ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశ స్వాతంత్రం కోసం తను గడిపిన జైలు జీవితంలో తన కుమార్తె ఇందిరా గాంధీకి ఎన్నో ఉత్తర ప్రత్యుత్తరాలలో తన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరపాలని కోరుకున్నారని ఆ మహనీయుని జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం అదృష్టమని అన్నారు . అనంతరం సామాజిక సేవలందిస్తున్న పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి, ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్ గార్లను శాలువాలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.అలంగీర్, కృష్ణయ్య, రసూల్, ఖాజా గౌస్, సుబ్బయ్య , నవ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయినులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



### విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపోదించుకోవాలి
### – సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్లోకా స్కూల్ లో కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైనవేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ చదువుకుంటేనే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. అలాగే విద్యార్థులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపోదించుకోవాలని, భవిష్యత్తు తరాలకు బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. దేశానికి దిశ, దశ నిర్దేశించేది బాలలే అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, పండిట్ నెహ్రూ పోరాటపటిమ, ఆయన గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపానేత ఆదినారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ వి.రమేష్, ఉపాధ్యాయులు, మురళీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### శ్రీ శివ పార్వతి పాఠశాలలో

**పుల్లంపేట మేజర్‌న్యూస్:** పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ పార్వతి విద్యాసంస్థలలో బాలల దినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మండల విద్యా శాఖ అధికారులు అయినటువంటి చక్రధర్ , నాగ తిరుమల రావు గారు, మండల రెవెన్యూ అధికారి అయినటువంటి నరసింహ కుమార్ , మండల ప్రాథమిక వైద్యాధికారి అయినటువంటి మనోజ్ కుమార్ ,ఎస్బివిడి సభా విద్యా సంస్థల కరస్పాండెంట్ అయినటువంటి శ్రీ శ్రీరాములు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో




మొదలై మండల రెవెన్యూ అధికారి అయినటువంటి నరసింహ కుమార్ ప్రార్థనతో మొదలెట్టడం జరిగినది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వారు మన భారతదేశ తొలి ప్రధాని నెహ్రూ అని, నెహ్రూ కి పిల్లలంటే చాలా ఇష్టమని, నేటి బాలలే రేపటి పౌరులని వారు తెలియజేయడం జరిగి నది.శ్రీ శివ పార్వతి విద్యాసంస్థల అధినేత అయినటువంటి శ్రీ సోము బాలాజీ బాబు విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ పిల్లలు నెహ్రూని చాచాజీ అని పిలిచేవారని, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆశీర్వదించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వకృత్వ పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, ఫార్మేటివ్ అసెస్మెంట్ ఎగ్జామ్స్ నందు బహుమతులు, బాలల దినోత్సవంగురించిస్పీచ్ ఇచ్చినటువంటి విద్యార్థులకు, సంగీతం, డ్రామాలు, పాటల పాడడం, కథలు చెప్పడం మొదలగు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించి గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతులను వేడుకలకు విచ్చేసనటువంటి అతిథులు ప్రధానం చేయడం జరిగి నది.సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా భరత వేదముగా అనేపాటకు విద్యార్థులు చేసినటు వంటి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులుహరి, పాంశాల అకాడమిక్ ఇంచార్జ్ నిత్యానంద్, ఉపాధ్యాయులుఅలీ,నరసింహారావు,రమణ, సాయి రూపేష్, రేఖ, గీత, మౌలాని, చిత్ర ,సాయి, జయ, మల్లేశ్వరి,సుజాత,మహేశ్వరి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగినది.



### నేటి బాలలే రేపటి పౌరులు
### – ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** నేటి బాలలే రేపటి తరాల భావిభారత పౌరులని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా మంగళవారం స్థానిక ఉర్దూ హై స్కూల్‌లోవిధ్యార్థులకు ఆయన చాక్లెట్లు పం చిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందుకు అనుగుణంగా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపోదించుకోవాలన్నారు. అలాగే దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పండిట్ నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేశారు. అంతేకాకుండా విద్యాబోధన, భోజనం, త్రాగునీరు తదితర అంశాలపై విధ్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం నాగరాజు, ఉపాధ్యాయులు ముజాహీదీన్, ఫాజ్, ఆప్ నేతలు పీరుబాషా, సిరాజ్, మౌలాలి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.




**వేంపల్లె మేజర్‌న్యూస్:** విధ్యార్థులు పండిట్ నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిల్లల కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించి, బహుమతులు పంచిపెట్టారు. అనంతరం ఆయన బాలల దినోత్సవం, పండిట్ నెహ్రూ జీవిత చరిత్ర గురించి విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**కాశినాయన మేజర్‌న్యూస్ :** శ్రీ అవధూత కాశినాయన మండలం ఎంపీపీ ఎస్ ఆకుల నారాయణ పల్లె యందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడంజరిగిందిఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులుప్రధానోపా ధ్యాయుడు యు సుబ్రహ్మణ్యంసహోధ్యాయుడు పి రమణారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలు అంటే ఆయనకు అభిమానమని తెలిపారు

**వేంపల్లె మేజర్ న్యూస్:** భవిష్యత్ తరానికి వెలుగు దివ్వెలు బాలలే అని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. పండిట్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా.. బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ పండిట్ నెహ్రూకు పిల్లలంటే అమితంగా ఇష్టపడేవారని, ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దేశ నాయ కుల వేషధారణఅందరినీఆకట్టుకుంది. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు గ్యారెంటీపై అవగాహన కల్పిస్తున్న భూపేష్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన భవిష్యత్తు గ్యారంటీ అనే పథకాలపై కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు మంగళవారంతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, ఐటీడీపీ సభ్యులు,నాయకులు,కార్యకర్తలతో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి భవిష్యత్తుకు గ్యారంటీ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భవిషత్తుకు గ్యారంటీలో భాగంగా మిని మేనిఫెస్టో ప్రకటించారు. ఈ మినీ మేనిఫెస్టో లో మహిళలకు,రైతులకు,నిరుద్యోగులకు లబ్ది చేకూర్చే విధంగా ఆరు పథకాలను ప్రకటించారు. ప్రకటించిన పథకాలను మనమంతా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఒక కుటుంబానికి ఎంత మేలు జరుగుతుందో ఒక హామీ పత్రం(బాండ్) వ్రాసివ్వాలని సూచించారు. బాండ్ పత్రం ఇవ్వడం వలన ప్రజలకు పార్టీ యొక్క చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతినాయకుడు,కార్యకర్తనిరంతరంసైనికుడిలాపనిచేసిబాబుని ముఖ్యమంత్రిగా చేసుకొని నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాష్ట్రాన్ని, నియోజక వర్గాన్ని అభివృద్ధిపథంలోనడిపేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు,దేవగుడికుటుంబఅభిమానులు పాల్గొన్నారు.



హాజరైన ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు

## నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలు

### కోవరగుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ జయంతి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** నేటి పిల్లలు రేపటి నవభారత నిర్మాతలు, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పని చేద్దాం అంటూ మన భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, నవంబర్ 14వ తేదీ మంగళవారం సింహాద్రిపురం మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోవరంగుట్టపల్లి లో మంగళవారం భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా లిలిబాలల దినోత్సవం లిలివేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులందరు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎన్ రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర, ప్రశాంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు





# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**– ఎమ్మెల్యే నవాజ్ బాషా కితాబు**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మదనపల్లి పట్టణం,సిటిఎం రోడ్డు, గొల్లపల్లి సర్కిల్ నందు గల ప్రధాన గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 7వ వార్డ్ కౌన్సిలర్ లతా సుధాకర్ ఆధ్వర్యంలో,గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గం శాసన సభ్యులు ఎం.నవాజ్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని (బాలల దినోత్సవం) గ్రంథాలయంలో జరుపుకోవడం,గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతంప్రపంచం సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని, అయితే గ్రంథాలయాల ప్రాముఖ్యత ఇప్పటికీ తగ్గలేదన్నారు. విద్యార్థులు ఖాళీ సమయం దొరికినప్పుడు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని తమ మేధోసంపత్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం 7వ వార్డు కౌన్సిలర్ గ్రంథాలయాలు,విజ్ఞాన భాండాగారాలన్నారు. ఇక్కడ అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. డిజిటల్ లైబ్రరీకూడా అందు బాటులో ఉందన్నారు.ఎమ్మెల్యే నవాజ్ బాషా లైబ్రరీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియా డారు.చివరగా గ్రంథాలయ అధికారిణి ఆర్. వసంత కుమారి మాట్లాడుతూ 56 గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వ తేది నుండి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున విద్యా ర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు.తమ ఆహ్వానం మేరకు గ్రంథాలయ వారోత్స వాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే నవాజ్ బాషా,ఇతర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రంథాల యాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బి.టి.కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ మునిరత్నం, పాలిటెక్నిక్ కాలేజ్‌లైబ్రేరియన్ జనార్ధన్ రెడ్డి,కౌన్సిలర్లు ఎస్.వి. రమణ, రహీం,ఎం.వి.రమణ,రేణుకమ్మ,కో–ఆప్షన్ మెంబర్ శారదమ్మ,మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, వైకాపా నాయకులు బెలే రెడ్డి ప్రసాద్,సుధాకర్ ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.రమణ, ఉపాధ్యాయులు హరికృష్ణ,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు, కృష్ణమూర్తి రచయిత,నాగరాజ రిటైర్డ్ టీచర్,రెడ్డప్ప రిటైర్డ్ టీచర్,సహదేవరావు రిటైర్డ్ కమిషనర్, జడ్.పి.హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠకులు పాల్గొన్నారు

# మా కుమారుడు కనిపించలేదు : ఆవేదనతో అమ్మ, ఆచూకీ తెలపండి



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలోనిసరస్వతివిద్యామందిరం వెనుక భాగంలో నివాసం ఉంటున్న తమ్మిశెట్టి వెంకట రాములు ,పార్వతి లా కుమారుడు తమ్మిశెట్టిశ్రీనివాసులు(శీను)కనబడలేదని అమ్మ పార్వతి ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం పార్వతమ్మ విలేకరులతో మాట్లాడుతూ నా కొడుకు శ్రీనివాసులు గత కొంతకాలం నుంచి మతిస్థిమితంసరిగా లేదని దాదాపు మూడు వారాల నుంచి ఇంటినుంచి ఎక్కడికోవెళ్లిపోయాడనిదీనికిసంబంధించిపోలీస్‌స్టేషన్ కు వెళ్లి అక్కడఫిర్యాదుకూడాచేశానని,ఎవరైనాఅతని గుర్తిస్తేవెంట నేమాకుఈనెంబర్‌కుసమాచారం9390437013ఇవ్వాలని కోరారు.



# సేవే అతని పరామవధి

**– పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తున్న వైనం**

**– రాజంపేటలో సరికొత్త సేవా వ్యక్తిత్వమే గాలివీటి వివేకానంద రెడ్డి**

**అన్నమయ్య ప్రతినిధి మేజర్ న్యూస్ :** గాలివీటి వివేకానంద రెడ్డి కొద్దీ రోజులుగా రాజంపేట నియోజకవర్గంలో వినిపిస్తున్న సేవ మూర్తిభవించిన పేరు.రాజంపేట నియోజకవర్గం నుండి ఎవరు వైద్యం కోసం కడప నగరానికి వచ్చినా,పేద ధనిక వర్గ విభేదాలతో సంబంధం లేకుండా రోగ నిర్ధారణ నుండి చికిత్స వరకు చివరకు మందులు కూడా తన స్వంత నిధులను వెచ్చించి సేవ చేస్తున్న వివేకానంద రెడ్డి పట్ల సర్వత్రా హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలానికి చెందిన గాలివీటి వివేక్ వృత్తి రీత్యా కడప నగరంలో అతిపెద్ద రోగానిర్ధారణా( డైయాగ్నోస్టిక్)కేంద్రం కార్పొరేట్ వసతులతో ఏర్పాటు చేశారు. వైద్యం కోసంరోగనిర్థారణకోసం ప్రజలు పడే ఇబ్బందులను దగ్గరగా చూసిన గాలివీటి వివేక్ తన స్వంత నియోజకవర్గానికి సేవ చేయాలనే తలంపుతో నిర్ధారణా పరీక్షలు తన సంస్థలో ఉచితంగా చేసి పంపడం ప్రారంభించారు.దానికి కొనసాగింపుగా రోగ నిర్ధారణ పరీక్షలు పూర్తి బాడీ చెకప్ రక్త పరీక్షలు, గుండె స్కాన్లు, గర్భవతి స్కానింగులు, డాక్టర్ కన్సల్టేషన్ లు, సిటీ స్కానింగులు,ఎమ్మారై స్కానింగులు, తన సొంత నిధులను వెచ్చించి ఉచితంగా చేయిస్తూ చివరకు పట్టణానికి రాలేని వారి కోసం సైతం నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామాలలో సూపర్ స్పెషాలిటి డాక్టర్ లతో మెడికల్ క్యాంపులుఏర్పాటుచేస్తూవారిని పరీక్షించి అవసరం అయిన మందులు కూడా తమ స్వంత సంస్థ ద్వారా పూర్తి ఉచితంగా అంది స్తున్నారు.అనేక మంది ఈ సేవలను పొందుతూ గాలివీటి వివేకానంద రెడ్డి చేస్తున్న సేవను కొనియాడుతున్నారు.కేవలం వైద్యంలో సేవ కార్యక్రమం మాత్రామే కాక తన మండలంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేస్తుండటం గమనార్హం. వీరబల్లి మండలంలోని ఉన్నత పాఠశాలలో నీటి శుద్ధి యంత్రాన్ని వితరణ చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఆరోగ్యకరమైన నీటిని తాగుతున్నామనిఆనందంవ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా వీరబల్లి ఉన్నత పాఠశాల మైదానాన్ని కూడాఆధునికరించారు.ఇలాఅన్ని రకాలుగా తనకు తోచినరీతిలోసేవా కార్యక్రమాల ద్వారా ముందుకు సాగుతున్న గాలివీటి వివేకానంద రెడ్డి మరింత ఉన్నత స్థితికి చేరాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

- నాలుగు సార్లు దేశ ప్రధానమంత్రి పండిట్
- స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందించిన చాచా
- దేశ చరిత్ర పుటల్లో నిలిచిన స్వర్గీయ ప్రధాని జవహర్ లాల్
- మహాత్మా గాంధీ రాజకీయ వారసుడు నెహ్రూ
- డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్



నెహ్రూకు నివాళులర్పిస్తున్న జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

**రాయచోటి,మేజర్‌న్యూస్:** మన భారత దేశానికి ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. స్వచ్ఛమైన నీతివంతమైన పరిపాలన అందించి 4 సార్లు ప్రధానమంత్రిగా దేశానికి జనరంజక పాలన అందించిన నెహ్రూ పేరు సువర్ణ అక్షరాలతో భారతదేశ చరిత్ర పుటల్లో నిలిచిపోయిందన్నారు స్వర్గీయ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా తమ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం దేశంలో ఎన్నో వంతెనలు, రోడ్డు మార్గాలు, కర్మాగారాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, కట్టించి ప్రజల మన్ననలను పొందిన ఏకైక గొప్ప ప్రజానాయకుడు చాచా నెహ్రూ అని ఆయన కొనియాడారు. 1920లోప్రగతిశీలవర్గానికి నాయకుడిగా ఎదిగాడు.ఆ తర్వాత కాంగ్రెస్ కు, నెహ్రూ ను తన రాజకీయ వారసుడిగా నియమించడానికి మహాత్మా గాంధీ మద్దతును అందుకున్నాడని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమమే జగన్ అభిమతం: ఎమ్మెల్యే



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని కలమల్ల 2 గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎం దుకు కావాలి కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డ్ ఆవిష్కరించిన డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేద పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు సజవుగా అందాలంటే ఆంధ్రప్రదేశ్లో జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా చేసిన మంచిని వివరించడంతో పాటు గతంలో అధికారంలో ఉండగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ జోడి చేసిన మోసాలను గుర్తించడం విషయం చెప్పడమే లక్ష్యంగా పెట్టిన వై ఎ పి నీడ్స్ జగన్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసిన మంచిని పథకాల ద్వారా చేసిన మంచిని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి వివరిస్తూ 24 పేజీలతో రూపొందించిన పుస్తకాన్ని ప్రతి ఇంటికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, మండల ఉపాధ్యక్షులు పొన్న శ్రీను, సున్నపురాళ్లపల్లె సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీడీవో రహంతల్లయ్య,గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి

**కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి)..**



**వల్లూరు మేజర్‌న్యూస్** : విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపి చక్కగా చదవాలని శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు(అంజి) అన్నారు, మంగళవారం మండల పరిధిలోని శ్రీ యాదలా శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ నవంబర్ 14న భారతదేశం మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరపడం జరుగుతుందని తెలిపారు, ప్రతి విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు..

# ప్రజా సంక్షేమ రథసారథి జగన్

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంఅర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంధ్వారా అభివృద్ధి జరుగుతుందని సీఎం జగన్మోహన్ రెడ్డి నమ్మకమనిమండలకన్వీనర్ చెవ్వు.శ్రీనివాసులు రెడ్డి అన్నారు .మంగళవారం నేతివారిపల్లి సచివాలయం లోరాష్ట్రానికి మళ్ళీ జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ జగనన్నఆమలు పరుస్తున్న సంక్షేమం, అభి వృద్ధి, నవరత్నాల అమలువల్ల ప్రజలకు ఎంతో మంచిజరిగిందని అందుకే మళ్ళీ జగనన్నెముఖ్యమంత్రి కావాలంటూ ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ జండా ఆవిష్కరించారు.జగనన్నవల్లజరిగిన మంచిని వివరించేందుకు నిర్దేశించిన బుక్ లెట్ లను వాలంటీర్లకు అందజేశారు. రాష్ట్ర కనీస వేతన సవరణ చట్టం బోర్డు మెంబర్ మలిశెట్టి.వెంకటరమణ, స్థానిక వైసిపినాయకులు పిచ్చిరెడ్డి,సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బ రాయుడు, యానాదిరెడ్డి, సర్పంచ్ రెడ్డెయ్య, సుబ్రమణ్యం, రమేష్,శేఖర్, ప్రభాకర్, సుబ్బ రత్నమ్మ ఎంపిటిసిచంగలరాయులు,ఓబీలుసుబ్బమ్మ,కమలాకర్, రమణారెడ్డి, పాల్గొన్నారు.



## వై ఏపి నీడ్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అనంతరాజుపేట సచివాలయ-2 లో సోమ వారం నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ ,అనే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని , డిబిటీ నాన్ డిబిటీ ద్వారా పన్నెండుకోట్ల నలభై రెండు లక్షల అరవై తోమిది వేల రెండు వందలా ముప్పై రూపాయల మంజూరు అయినాయని , నేమ్ బోర్డ్ ను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వివక్షకు తావు లేకుండా సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాల అమలు, నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలందరికీ జీవన ప్రమాణాలు కల్పన,సామాజిక న్యాయ నినాదంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు,సమచిత స్థానం కల్పిస్తూ, మహిళా సాధికారతకు ముందుపీఠ వేస్తూ, ఒక్క అనంతరాజంపేట పంచాయతీ రెండు సచివాలయాలకే 37 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరంలో, ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా చేకూరిన లబ్ధి, గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు ప్రజలకు జరుగుతున్న మేలును వివరిస్తూ, ఈ కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలన్న, పేద బడుగు బలహీన వర్గాలక మేలు జరగాలన్న మరల మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందని అన్నారు.కాగా రామాయపాలెం ఎస్టి కాలనీ నందు వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసి గ్రామస్తులతో మాటమంతి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ డాక్టర్ నాయక్,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ,సర్పంచ్ సుబ్రహ్మణ్యం,ఎంపీటీసీ జనార్దన్ రాజు, బండారు మల్లికార్జున,ప్రతాప్ రెడ్డి,ఆదమ్,ముద్దపోలు ఆదినారాయణ, ఈఓపిఆర్డీ నాగార్జున, వాలంటీర్లు సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## పేదలకు మంచి జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలి

### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేదలకు మంచి జరగాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలి అని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారంజగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో , అవినాష్ రెడ్డి ఆశీస్సుల తో, వైఎస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన స్థానిక వెలమవారిపల్లె సచివాలయం నందు నరసారెడ్డి పెట్రోల్ బంక్ ప్రక్క సందు "ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి" కార్యక్రమం జె సి ఎస్ కన్వీనర్లు పార్న పల్లి కిషోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ రంగనాయకులు, వైఎస్ఆర్సీపీ నాయ కులు,కార్యకర్తలు ,అభి మానులు, కౌన్సిలర్ ,మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ, సచివాలయ కన్వీనర్ లకు, గృహ సారధుల ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు బాగుండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని, అలాంటి మంచి చేసే నాయకుడు మరోసారి ముఖ్యమంత్రి చారిత్రక అవసరమని, ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ, ప్రజా సమస్యలు తీర్చే లక్ష్యంతోనే జగన్మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారని, ప్రజల అవసరాలు సమస్యలు తీర్చడానికే గడపగడప మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్న సురక్ష ఇలా ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుంది అని, జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించేందుకు ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించడం జరుగు తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప , కౌన్సిలర్స్ విజయ నాయుడు, కోడి రమణ, పురుషోత్తం డేనియల్, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది నాయుడు, మెప్మా అర్పిలు మస్తాన్ బి ,మల్లేశ్వరి, మరియు ఇతర వైకాపా నాయకులు, సంపత్, శ్రీరాములు, రమేష్ ,సిద్దయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాలు జీవోను మార్పు చేసి అందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

### ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కరెడ్ల క్రిష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి వినతి పత్రం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కరెడ్ల క్రిష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరెడ్ల క్రిష్ణ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వర్కింగ్ జర్నలిస్టులు అం దరికీ ప్రభుత్వం మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేయాలని మైదు కూరు నియోజకవర్గం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు (ఏపీయూ డబ్ల్యూజే ) కరెడ్ల క్రిష్ణ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 395లో మార్పులు సవరణలు చేయాలని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డికి మైదుకూరు నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురాం రెడ్డి సానుకూలంగా స్పం దించారు. జర్నలిస్టులకు ఉచితంగా ఇంటి స్థలం కేటాయించడం సమంజసం అయినది అన్నారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు కరెడ్ల కృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 9000 మంది జర్నలిస్టులకు మాత్రమే 2023 -24 సంవత్సరానికి గాను అక్రిడేషన్ సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు. అనేక కారణాల వల్ల 12,000 మంది జర్నలిస్టులు అక్రిడేషన్ పొందలేకపోయారన్నారు. 2023లో అక్రిడేషన్ లేదన్న కారణంతో స్థలాలు నిరాకరించడం సమంజసం కాదన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కూడా మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేసేలా సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వాలు పాటిస్తూ వచ్చిన నిబంధనల మేరకు ఇంటి స్థలాన్ని మంజూరు చేయాలన్నారు. ప్రస్తుత జీవోలో పేర్కొన్న నియమాలన్నింటి కూడా మార్పులు చేసి సహృదయంతో జర్నలిస్టులను గౌరవించి స్థలాలు మంజూరు చేయాలన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సంకల్పం నెరవేరేందుకు వీలుగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టు సంఘాలకు భాగస్వామ్యం కల్పించి,ఇంటి స్థలం మంజూరులో వర్కింగ్ జర్నలిస్టులందరికీ స్థలాలు ఇచ్చేలా న్యాయం జరిగేలా సానుకూలంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ ప్రతినిధులు మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ సూర్య పాత్రికేయుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.


సూర్య
**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

### ఘనంగా బాలల దినోత్సవం - వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న




**వల్లూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులంతా చక్కగా చదువుకొనిగొప్పస్థాయిలకు ఎదగాలని వల్లూరు మం డల సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న అన్నారు, మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వల్లూరు ఎస్సై పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 14న భారతదేశం యొక్క మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మన దేశమంతట బాలల దినోత్సవం వేడుకలను జరుపుకుంటామని తెలిపారు, జవహర్ లాల్ నెహ్రూ పిల్లలను ఇష్టపడే వారు, అందుకోసం ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవం వేడుకలను మన దేశం లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, అదేవిధంగా శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు, అలాగే సేవే లక్ష్యంగా సేవ భావంతో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేయడంచాలా సంతోషకరమని చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డిని అభినందించారు, ప్రతి విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తెలిపారు, చదువుకొని గొప్ప గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు, అనంతరం కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు, విద్యార్థినులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సలహాదారుడు శ్రీరామ స్వరాజ్య భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు..



# శబరిమలై కు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

## ఆర్టీసీ డిఎం ప్రవీణ్ కుమార్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పరిసర గ్రామాల నుంచి శబరిమలై వెళ్లేఅయ్యప్ప స్వామీ భక్తుల కు అద్దె ప్రాతిపదికన వారు కోరిన రూట్ల లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ పి.వి.ప్రవీణ్ మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆర్టిసి. బస్సు నందు ఆడియో, వీడియో,సెల్ ఫోన్ ఛార్జింగ్ సౌకర్యం కలదు. భక్తులు ఇచ్చిన రూట్ ప్రకారం పుణ్యక్షేత్రాల సందర్శనము. గురుస్వామి, వంట మాస్టరు, అటెండెంట్ తో సహా మొత్తం ఏడు మందికి ఉచిత ప్రయాణం. అపార అనుభవం కలిగిన ఇద్దరు డ్రైవర్లు ఉంటారు. సూపర్ లగ్జరీ 2/2 పుష్‌బ్యాక్ 35సీట్లు అద్దె ?57.00 అల్ట్రా డీలక్స్ 2/2 పుష్ బ్యాక్ 39 సీట్లు అద్దె ? 61.00 ఎక్స్ ప్రెస్ 2,3 సీట్లు 49 అద్దె ?62.00 మిగతా వివరాలకు డిపో మేనేజర్ 9959225778 సహాయ మేనేజర్ (టి) 94930 72903 సీఐ జనరల్ 9493035926 లను సంప్రదించగలరు.

# హిందూ స్మశాన వాటిక రహదారికి సహకరిస్తా

## వైఎస్ఆర్సీపీ మండల ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని హిందూ స్మశాన వాటికకు రహదారికి సహకరిస్తానని వైఎస్ఆర్సీపీ మండల ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి తెలిపారు. గత 30 ఏళ్లుగా స్మశాన వాటికకు రహదారులు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మంగళవారం మాధవరం-1 పంచాయతీ గ్రామ ప్రజలు సిద్ధవటం మండల వైసీపీ ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి 24 గంటల్లో స్మశాన వాటికను పరిశీలించి తక్షణమే సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు మరియు నేల చదును చేయించడానికి మేడా ఫౌండేషన్, ఎం.ఆర్.కే.ఆర్ కన్స్ట్రక్షన్ ద్వారా సొంత నిధులతో పనులను చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్, జింకా ఓబుల నరసయ్య, శివకేశవులు, మెరువ జయరామయ్య, భోగా సుబ్బరాయుడు, మాడా పవన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ వాలీబాల్ జట్టుకు మిట్స్ విద్యార్థి ఎంపిక

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చివరి సంవత్సరం చదువుతున్న ఎస్.మధన్ మోహన్ రెడ్డి వాలీబాల్ పురుషుల విభాగం జేఎన్టీయూ అనంతపూర్ ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్లలో యూనివర్సిటీ టీంకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కడపలోని కె.ఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన సెలెక్షన్లలో ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ టీంకు ఎంపికయినట్లు ఆయన తెలిపారు.కర్ణాటక రాష్ట్రంలోని బెళగావిలో జరుగు ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు.ఎంపికైన విద్యార్థిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# సైకో ప్రభుత్వాన్ని అంతమొందించాలి : టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సైకో పాలన ను అంతమొందించేందుకు ప్రతి టిడిపి కార్యకర్త నాయకులు గట్టిగా పని చేయాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ, జనసేన అధిష్ఠానాల ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇరుతెలుగుదేశం, జనసేన అధిష్ఠానాల ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇరు పార్టీల నాయకులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించినప్పుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పందించారు.ఆ తర్వాత నారా లోకేష్ తో కలిసి పవన్ కళ్యాణ్ కలిసి చంద్రబాబు తో ములాఖత్ తర్వాత 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేన కలిసి పోటీ చేస్తామని ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ సైకో పాలన లో నరకం అనుభవిస్తున్న ప్రజల బాధలు తెలుసుకుని ఈ ప్రభుత్వం నుండి విముక్తి కలిగించడం కోసం కలిసి పని చేస్తామని చెప్పారు. జనసేన నాయకుడు అల్లం సూర్య నారాయణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పని చేస్తామని చెప్పారు.జమ్మలమడుగు తాలూకాలో తెలుగుదేశం పార్టీతో కలిసి ప్రజా సమస్యల పైన పోరాడుతూ రానున్న ఎన్నికలలో జనసెన,టీడీపీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యం గా పని చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,నాగార్జున,శ్రీనివాసులు,జగదీష్, కిరణ్ రాయల్, వనం గురుకుమార్, సూర్య రాయల్, ధన్పాల్ రవి, పొన్నపురెడ్డి రామచంద్రారెడ్డి, సాయి, దువ్వూరు మురళి, అనిల్ కుమార్, చిన్న, నవీన్ రాయల్, పొంతల బాబు, ఐజయ్య, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పార్టీల నాయకులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించినప్పుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పందించారు.ఆ తర్వాత నారా లోకేష్ తో కలిసి పవన్ కళ్యాణ్ కలిసి చంద్రబాబు తో ములాఖత్ తర్వాత 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేన కలిసి పోటీ చేస్తామని ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ సైకో పాలన లో నరకం అనుభవిస్తున్న ప్రజల బాధలు తెలుసుకుని ఈ ప్రభుత్వం నుండి విముక్తి కలిగించడం కోసం కలిసి పని చేస్తామని చెప్పారు. జనసేన నాయకుడు అల్లం సూర్య నారాయణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పని చేస్తామని చెప్పారు.జమ్మలమడుగు తాలూకాలో తెలుగుదేశం పార్టీతో కలిసి ప్రజా సమస్యల పైన పోరాడుతూ రానున్న ఎన్నికలలో జనసెన,టీడీపీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యం గా పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాగార్జున,శ్రీనివాసులు,జగదీష్, కిరణ్ రాయల్, వనం గురుకుమార్, సూర్య రాయల్, ధన్పాల్ రవి, పొన్నపురెడ్డిరామచంద్రారెడ్డి,సాయి,దువ్వూరు ముం ళి, అనిల్ కుమార్, చిన్న, నవీన్ రాయల్, పొంతల బాబు, ఐజయ్య, తెలుగుదేశం పార్టీ, జనసేనపార్టీ, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్ కు మెరుగైన వైద్య పరికరాలు అందించాలి

## రైతు సేవ సమితి ఆధ్వర్యంలో వినతి




**మైదుకూరు మేజర్ న్యూస్ :** దాదాపు మూడు లక్షల పైన జనాభా, రెండు లక్షల 14 వేల ఓటర్స్ ను కలిగి ఉన్న మైదుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందాలంటే నియోజకవర్గ కేంద్రమైనమైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్రే ,స్కానింగ్ వైద్య యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అన్నారు. ఈరోజు రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి రమణ మాట్లాడుతూ మైదుకూరు నియోజక వర్గంలోని సామాన్య పేద ప్రజానీకానికి ప్రభుత్వ వైద్య సేవలు అందాలంటే చాలా కష్టంగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు రోగ నిర్ధారణ జరగాలంటే చాలా కష్టంగా ఉందని స్కానింగ్, ఎక్రే విభాగాల ద్వారా రోగ నిద్దారణ జరగాలంటే అటు కడప రిమ్స్ కు గాని, లేదా పొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ కి పోయి రోగనిద్దారణ చేసుకుని రావాలంటే రెండు లేదా మూడు రోజుల సమయం పడుతుంది అలా కాకుండా నియోజకవర్గ ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందాలంటే నియోజకవర్గ కేంద్రమైన మైదుకూరు ప్రభుత్వ వైద్యశాలలో స్కానింగ్, ఎక్రే విభాగాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు వైద్య సేవలు బాగుగా అందుతాయని ఆయన అన్నారు. ఎక్రే , స్కానింగ విభాగాలు ఏర్పాటు చేయాలని మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కరిముల్లా గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది . పై పరికరాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మరింత స్థాయిలో ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణతోపాటు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజ నేయులు, నాయకులు కత్తి నాగిరెడ్డి, పుష్పరాజ్, గోశెట్టి రాఘవ, అహ్మద్, గురు ప్రసాద్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె వెంకటరమణ, నియోజకవర్గ నాయకులు నల్లోల్ల ఓబులేష్, జన్నారం రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడుతో సాధ్యమవుతుందని టిడిపి ఇన్చార్జి భూమేష్ రెడ్డి అన్నారు మంగళవారం సాయంత్రంజమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డులో ""బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ "" కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మొదటగా దస్తగిరి స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ను వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఈ సైకో ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపాలిటీ పరిధిలో పన్నులు పెంచుకుంటూ పోతున్నారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత పన్నులు తగ్గిస్తామని చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ముస్లింలకు రంజాన్ తోఫా దుల్హన్ పథకం ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చేవారని ఈ వైయస్సార్ ప్రభుత్వంలో ముస్లింలకు ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్దె దించాలని రాబోయే ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా తననుశాసనసభ్యునిగాగెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి, నాగూర్ భాష, ప్రసాద్, మాబు షరీఫ్,రఫీ,గోరా భాష, గైబు,రసూల్, సురేంద్ర, కులాయి, అన్వర్, బుస్సు భాష,రాయల్ కిరణ్, జయచంద్ర.నెల్సన్ కుమార్.ఐఎల్ చిన్న.నవీన్ రాయల్ ఫిలిప్. జగదీష్, మునేసులు,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబం అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యా దీవెన వసతి దీవెనపై షరతులను ఆపాలని : ఎస్ఎఫ్ఐ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి నవరత్నాలలో భాగంగా విద్యార్థులకు స్కాలర్ షిప్స్ , ఫీజు రీయింబర్స్మెంట్ కి బదులుగా అమ్మబడి , విద్యా దీవెన , వసతి దీవెన, విదేశీ విద్యదీవెన, అనీ ప్రవేశ పెట్టడం జరిగిందని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మరింత మోసం చేసేందుకు కొత్తగా చెప్తున్న మాట తల్లిదండ్రులు జాయింట్ అకౌంటు ఉండాలని ఆ జాయింట్ అకౌంట్ ఉంటేనే విద్యార్థులకు విద్యాదీవెన ,విద్యా వసతి దీవెన, అమ్మ ఒడి, నిధులు పడతాయని చెప్పడం చాలా దారుణం ఉన్నారు ఇప్పటికే చాలా మంది విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా సరిగ్గా అమ్మఒడి వేయకుండా షరతులు విధించి పెట్టిందన్నారు అలాగే కొంతమంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి విద్యా దీవెన వస దీవెన కూడా దాదాపు ఇంకనూ పెండింగ్లో ఉన్నాయని చెప్పి తెలియజేశారు అమ్మవారి లో మొదటి సంవత్సరం 5000 ఇచ్చి రెండవ సంవత్సరము 14000 మూడో సంవత్సరం 13000 గత రెండు నెలల కిందట కూడా అమ్మఒడి దాని విద్యార్థులకు 9000 ఇలా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను కోతలు కోసుకుంటూ విద్యార్థులకు బకాయిలను వారి అకౌంట్లో వేయడం జరిగిందని అన్నారు. మళ్లీ ఇప్పుడు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఒకటే జాయింట్ అకౌంట్ ఉండాలని చెప్పడం చాలా దారుణం ఉన్నారు. ఇలా చెప్పడం వలన తల్లిదం డ్రులు విద్యార్థులు అందరూ బ్యాంకులు చుట్టూ ఆధార్ కార్డ్ అప్డేట్ కోసం తిరుగుతూ ఉన్నారు చాలావరకు ఆధార్ సేవలు అంతంత మాత్రమే పనిచేస్తున్నాయన్నారు ఇది ఇలా ఉండగా 18 సంవత్సరాలు పైబడిన వారికి పాన్ కార్డు కూడా జత చేయాలని చెప్పడం చాలా దారుణం అన్నారు. వీటన్నిటిని బట్టి విద్యార్థుల వసతి దీవెన విద్యా దీవెన లో కూడా కోతలు విధించి, విద్యార్థులను మోసం చేయాలని స్పష్టంగా కనిపిస్తుందన్నారు ఇప్పటికే పీజీ విద్యార్థులకు జీరో నెంబర్ 77 తెచ్చి వారికి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఉన్నత విద్యకు దూరం చేశారు. కావున ప్రభుత్వం వసతి దీవెన విద్యా దీవెన అమ్మవారి ఉన్న షరతులను తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇలాంటి షరతులు ఎప్పుడూ చూడలేదు వీటి కోసం ఏనాడు బ్యాంకుల చుట్టూ ఆధార్ కార్డు సెంటర్ ఉన్న చుట్టూ తిరగలేదని వాపోతున్నారు. విద్యను ఉచితం అని చెప్పి ఈ విధంగా ఇలా షరతులు పెట్టీ మధ్యలోనే విద్యను ఆపేసే విధంగా ఉందని అంటున్నారు. కావున విద్యార్థులకు తల్లిదండ్రుల జాయింట్ అకౌంట్ కచ్చితంగా ఉండాలనే నిబంధన పెట్టడం వలన చాలామంది విద్యార్థులకు విద్యా వసతి దీవెన విద్యా దీవెన, అమ్మ వడి, దూరమయ్యే ప్రమాదం చాలా ఉందని తెలియజేశారు. వీటి వలన ఇప్పటికే అమ్మ వడి కి విద్యార్థులు దాదాపు 40% అమ్మ వాడికి దూరమయ్యారు. విద్యార్థులకు ఫోన్ నెంబర్ లింకు, ఆధార్ లింకు, ఆధార్ అప్డేట్ బ్యాంక్ అకౌంట్లకు లింక్ లు చేసుకొని వారంత కొన్ని విద్యా పథకాలకు దూరమయ్యారు. కావున వెంటనే తల్లిదండ్రుల జాయింట్ అకౌంట్ ఉండాలనే షరతును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్ రాజేష్ చిన్న తదితరులు పాల్గొన్నారు



# సందీప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### - అమెరికన్ ఫుట్ బాల్ కెప్టెన్‌గా సందీప్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పి సందీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రోగులకు బ్రెడ్లు పండ్లు ఆయన అభిమానులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా లెక్చరర్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగిభారత్‌దేశంతరఫున కెప్టెన్‌గా వరల్డ్ కప్ లోను ఏషియన్ కప్పులోను నాయకత్వం వహించి అనేక దేశాలపై విజయం సాధించి భారత్ తరపున అనేక దేశాల్లో అమెరికన్ ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొని భారతదేశానికి పేరు తీసుకురావడం జరిగిందన్నారు సందీప్ రెడ్డి నాయనమ్మ సీనియర్ వైసీపీ నాయకురాలు పి కృష్ణమ్మ తండ్రి పి నాగార్జున రెడ్డి ఏపీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీరాజ్ డెవలప్మెంట్ తల్లి సురేఖమ్మ కుమారుడు సందీప్ రెడ్డి చిన్ననాటి నుండి ఆటల పోటీల్లో మక్కువతో అండర్ 16 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా కర్నూలు జిల్లాకు నాయకత్వం వహించి రాష్ట్రస్థాయిలో కప్ సాధించడం జరిగిందని తర్వాత అమెరికన్ ఫుట్బాల్ లో జాతీయస్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలోనూ వైఎస్ఆర్ కడప జిల్లా పేరును గుర్తింపు తేవడం జరిగింద న్నారు ప్రస్తుతం అమెరికాలో అమెరికన్ ఫుట్బాల్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని సందీప్ రెడ్డి ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భారతదేశానికి నాయకత్వం వహిస్తూ భారతదేశానికి మరెన్నో విజయాలు సాధించి పెట్టాలని ఆయన అభిమానులు కోరారు



# దేశ సర్వతోముఖాభివృద్ధిలో నెహ్రూ పాత్ర అమోఘం

### - కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతదేశాన్ని క్లిష్ట పరిస్థితులలో అన్ని రంగాలలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి ప్రపంచంలో దేశ కీర్తి ప్రతిష్ఠలు పతాక స్థాయికి తీసుకెళ్లిన ఘనత జవహర్ లాల్ నెహ్రూకే దక్కిందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డి సాహెబ్ కితాబునిచ్చారు. మంగళవారం నెహ్రూ జయంతిని పురస్క రించుకొని బాలల దినోత్సవం సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెడ్డి సాహెబ్ నేతృత్వంలో పార్టీ నాయకులు స్థానిక చైతన్య సర్వీస్ సొసైటీ ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పండ్లు పంచిపెట్టారు. అలాగే చిన్నారులతో కలసి నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూప్రపంచంలో ఏ దేశానికి లేని యువత భారతదేశానికి ఉందన్నారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తులు కలలుగన్న దేశానికి నాడు బీజం వేసింది కాంగ్రెస్ పార్టీనేనని కొనియాడారు. నెహ్రూ నాయకత్వంలో తీసుకున్న సాహసోపేతమైన సంస్కరణలు నేడు దేశ సర్వతోముఖాభివృద్ధికిదోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. చిన్నారులుఅంబేద్కర్,అబ్దుల్ కలాం లను ఆదర్శంగా తీసుకొనిఉన్నతస్థాయికిఎదగాలనిఆకాంక్షిం చారు. అనంతరం సురేంద్ర రెడ్డి మాట్లా డుతూ నెహ్రూ ప్రపంచంగర్వించదగ్గ నేత అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె.బాష,మహబూబ్ పీర్,పవన్, చలపతి, సోము,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఇంటి స్థలాల కేటాయింపుల్లో జీవోను సవరించండి

### ప్రభుత్వ విప్ కొరముట్లకు జర్నలిస్టుల వినతి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపులో ప్రభుత్వం జారీ చేసిన జీవోలో సవరింపులు చేయాలంటూ రైల్వేకోడూరు జర్నలిస్టులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరముట్ల తో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ఇళ్లస్థలాలు ఎవరికి రావని ఆ జీవోను సవరించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

# భాజపా అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా బాలసుబ్రహ్మణ్యం యాదవ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బిజెపి అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా మదనపల్లి పట్టణానికి చెందిన ఓ.బాల సుబ్రమణ్యం యాదవ్ ను నియమిస్తూ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేశారు. బాలసుబ్రమణ్యం యాదవ్ గతంలో బీటి కళాశాల కేంద్రంగా ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా వివిధ స్థాయిల్లో బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గాను,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా,అదేవిధంగా బిజెపి పార్టీలో మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులుగా తన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన బాలసుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ తాను గతంలో బిజెపి పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం తనకు ఈ బాధ్యతలు అప్పగించిందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి,పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బిజెపి పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తానన్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి,జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, నాయకులు బర్నేపల్లి రవికుమార్,భగవాన్,శ్రీకాంత్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలసపాడు గుడి తిరుణాల ఏర్పాట్లను పరిశీలించిన సి.ఐ,ఎస్.ఐ.

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ. పేతురుపరిశుద్ధ.పౌలుచర్చి136వవార్షికోత్సవం (తిరునాళ్ళ) డిసెంబర్ 2, 3వ తేదీలలో జరగనున్నది. దీనికి సంబంధించి తిరుణా లకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నారు. ఈ నేపద్యంలో సి.ఐ.చిరంజీవి , ఎస్.ఐ. నాగమురళిసిబ్బందితోవచ్చితిరుణాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, తాగునీటి సౌకర్యం,బారికేడ్లు, తెలుగు గంగ కాలువ దగ్గర బారికేడ్లు, అంగళ్లు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర సమస్యలపై పాస్టరేట్ చైర్మన్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియెల్ బాబు, కమిటీ బృందంను సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బేబీ సరోజ,రవి క్రిస్తుదారి,సాల్మన్, దేవిడ్,ప్రసన్న,రవి సుధాకర్,ప్రవీణ్ (చిన్ను) ,అరుణ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# నేడు సుండుపల్లిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** కలెక్టర్ గిరీష పిఎస్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో జగన్నన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని, జాయింట్ కలెక్టర్ సహా జిల్లా అధికారులు అందరు హాజరు అవుతారని సుండుపల్లి మండల అభివృద్ధి అధికారి రామచంద్ర తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వాటికి పరిష్కారం లభిస్తుందని మండల ప్రజానీకం అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# మంత్రిని నూతన కళ్యాణ మండప ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన వైసిపి యూత్ లీడర్



**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** తిరుపతిలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళ వారం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వంగా కలిసి త్వరలో కె.వి పల్లి మండలం వగళ్లలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంప్రారంభోత్సవానికి ఆహ్వా నించి, మండలం లోని స్థానిక సమ స్యలను గురించి మంత్రికి వివరిం చారు కె.వి. పల్లి మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న అవసరాన్ని వివరించండి : వైకాపా నాయకులు



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్ళి ఆంధ్ర ప్రదేశ్ కి మళ్ళీ జగనన్న నే ఎందుకు కావాలి రాష్ట్ర ప్రజానీకానికి జగనన్న అవసరాన్ని ప్రతి ఇంటికి వివరించాలని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,రాష్ట్ర పిసిబి సభ్యులు మరక శివ కృష్ణారెడ్డి లు పేర్కొన్నారు.వేముల మండలంలోని స్థానిక వేముల ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణం లో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం పై ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో సర్పంచ్ లకు ఎంపీటీసీ లకు మండల సచివాలయం కన్వీనర్లు కి వౌలంటర్లకు సచివాలయం సిబ్బంది కి నాయకు లకు మండల సిబ్బంది అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ,రాష్ట్ర పిసిబి సభ్యులు మరక శివ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిందన్నారు. ఆయా గ్రామాల్లో వలంటీర్లు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి గత ప్రభుత్వంలో ఏ మేరకు లబ్ధి చేకూరింది, మన ప్రభుత్వం ఎంత మేర లబ్ధి చేకూరిందన్న వివరాలను కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామిలతోపాటు మ్యానిఫెస్టోలో లేని హామిలను కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తోందని,వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు విజయ వంతం చేసేందుకు కషి చేయాలన్నారు. అలాగే విద్యాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చి నాడు – నేడు పథకంతో ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చిన జగనే కావాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఆరోగ్య శ్రీ ద్వారా గ్రామీణులకు కూడా కార్పొరేట్ వైద్యం అందిస్తున్న జగనే మళ్లీ కావాలన్నారు. పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్‌లు అందిస్తూ రైతు భరోసా ఇస్తూ అన్నదాతలకు అండగా నిలిచిన ఏపీకి జగనే సీఎం కావాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి ఇంటికి వెళ్ళి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం లో చురుక్క పాల్గొని విజయ వంతం చేయాలి అని అన్నారు.అనంతరం కొందరు వౌలంటీర్లు బయోమెట్రిక్ లు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం అని సభాముఖంగా తెలియ జేయడం తో వెంటనే స్పందించిన వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి మండల వ్యాప్తంగా అవసరం అయిన అందరికీ తన సొంత డబ్బులతో బయోమెట్రిక్ లు అందిస్త అని వారికి హామీ ఇచ్చారు, ఈ నిర్ణయం పై అధికారులు ప్రజా ప్రతినిదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బబాజన్,మండి మా పీర, సర్పంచ్‌లు, రంగనాథ్ ము,రామాంజనేయులు రెడ్డి,నిర్మల,సాకే రమంజనమ్మా,గంగరాజు,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,అన్ని గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామస్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ స్టాంప్ రైటర్లు

- సమ్మెకు మద్దతు తెలిపిన సిపిఐ శివరామ్, శ్రీరాములు
- ప్రైమ్ 2.0 లోప భూయిష్టం మైదుకూరు దస్తావేజు రైటర్ల పెన్డౌన్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** రోడ్డున పడ్డ స్టాంప్ రైటర్లు సమ్మెకు మద్దతు తెలిపిన సిపిఐ శివరామ్, శ్రీరాములుప్రైమ్ 2.0 లోప భూయిష్టం మైదు కూరు దస్తావేజు రైటర్ల పెన్డౌన్‌సీఎం సార్ 30 వేల మంది కుటుంబాలకు పొట్ట కొట్టొద్దు రోడ్డున పడ్డ దస్తావేజు రైటర్లుదస్తావేజు లేఖర్లు నిరసన రిజిస్ట్రేషన్ విధానంలో పాత పద్ధతే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మైదుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరులు మంగళవారం నిరసన చేపట్టారు.నిరసనకు మద్దతుగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులుఏఐటియుసిశివరామ్,శ్రీరాములునిరసన చేపట్టడం జరిగింది.

# దేశ అభివృద్ధి విద్యతోనే సాధ్యం

## ఎస్టీయు ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం –ఆర్డీవో ఎ. వెంకటరమణ





**బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:** నెహ్రూ కలలుగన్న భారదేశ అభివృద్ధి విద్యతోనే సాధ్యపడుతుందని, అలాంటి విద్యారంగ అభివృద్ధికి ఎస్టీయు చేస్తున్న కృషి అభినందనీయమని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. ఎస్టీయు బద్వేలు మండలశాఖ ఆధ్వర్యంలో మండలశాఖ అధ్యక్షుడు ఎస్.రమేష్ రాజ అధ్యక్షతన బాలుర ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన బాలలదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ,మన దేశనాయకులు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించిన స్వతంత్ర భారతావని అభివృద్ధి పథంలో పయనిం చాలంటే విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, దేశభక్తి,నీతి నిజాయితీలు, పెద్దల పట్ల గౌరవ భావాలు కలిగి ఉండి మంచి పౌరులుగా ఎదిగినపుడే నెహ్రూ గారికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే కాక సామాజికసేవా కార్యక్రమాలలో సైతం ఎస్టీయు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. రమణారెడ్డి,వై. వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలలో అతి ముఖ్యమైన విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టే సంస్కరణలు ఆచి తూచి చేపట్టాలన్నారు. జాతీయ విద్యావిధానం అమలు పేరుతో ప్రభుత్వం తొందరపాటుగా చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ కారణంగా ప్రాథమిక విద్యావ్యవస్థ ప్రమాదంలో పడిందన్నారు. ఈకారణంగా పేద,బడుగు,బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్పోరేట్ విద్యారంగాన్ని ప్రోత్సహిం చేలా ఉన్న ఈ విలీన ప్రక్రియను ఉపసంహరిం చుకోవాలన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య అందా లంటే రకరకాల బోధనేతర పనులనుండి ఉపాధ్యాయులను మినహాయిం చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధ్యాయులను మానసి కంగా వేధించడం మానుకుని సమస్యలపరి ష్కారంలో మొండి వైఖరి విడనాడి, పరిష్కార మార్గాలు అన్వేషించి చిత్తశుద్ధి నిరూపించు కోవాల న్నారు.తదనంతరం ప్రతిభాపాటవ పరీక్షలలో గెలుపొందిన 75 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆర్డీవో, ఎంఇవో,ఎస్టీయు నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఎంఇవో డి. ప్రమీలాదేవి,ఇంఛార్జి ప్రధానో పాధ్యాయుడు కరీముల్లా,ఎస్టీయు రాష్ట్ర నాయకులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి,ఎన్. వెంకటసుబ్బయ్య, పి.వి. క్రిష్ణారెడ్డి,జిల్లా నాయకులు రామసుబ్బయ్య, విజయభాస్కర్,వెంకటసుబ్బయ్య,శివరాజ్, రమ ణారెడ్డి, జకరయ్య,విజయభాస్కర్ రెడ్డి,మండల శాఖ ప్రధానకార్యదర్శిశ్రీకాంత్,ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో ఘనంగా బాలల దినోత్సవం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో భారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళ వారం బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకు న్నారు.ముందుగా వెలుగు సిబ్బంది ఎం.స్వీటీ,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,వెలుగు సిబ్బందిని వేదిక మీదకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎం.స్వీటీ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, శాంతిదూత,రచయిత,భారత దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూజన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని మన వెలుగు సంస్థ నందు జరుపుకుంటున్నామని తెలిపారు.తరువాత వెలుగు సిబ్బంది విజయ కుమారి మరియు అయేషా జవహర్ లాల్ బాల్యం,స్వాతంత్ర పోరాటంగురించివివరించారు.వెలుగువిద్యార్థి రెడ్డి రాణి చిన్న ఉపన్యాసం ఇచ్చి అందర్నీ ఆశ్చర్య పరిచింది.అనంతరం వెలుగు సిబ్బంది ఒక చక్కటి గీతం పాడి అందర్నీ అలరించారు.ఇందులో భాగంగా పిల్లలకి సిబ్బందికి చాక్లేట్లు పంచిపెట్టారు. వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,వెలుగు సిబ్బంది ఎం.స్వీటీ, విజయకుమారి,అయేషా,చిన్నారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా సాయినాథ్



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ (ఇంచార్జ్)గా నియమితులైన పోతుల సాయి నాథ్ తంబళ్లపల్లి జనసేన పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్(ఇంచార్జిగా) సోమవారం రాత్రి పార్టీ కార్యాలయం నుండి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సాయినాథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పీఏసీచైర్మన్‌నాదెండ్ల మనోహర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గంలో జనసేన/తెలుగుదేశం పార్టీలు కలిసి పనిచేస్తాయని రాబోయే 2024 సర్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం స్థాపిం చడం కోసంకలిసిపనిచేస్తామనిఅన్నారు.నాపై ఉంచిన నమ్మకం వమ్ము చేయకు ండాపార్టీబలోపేతానికికృషిచేస్తానన్నారు.అదేవిధంగా నియోజక వర్గం లోనిజిల్లాజాయింట్‌సెక్రెటరీలనుఆరుమండలాల అధ్యక్షులను కార్యకర్తల ను అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# నేటి బాలలే రేపటి పౌరులు ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేయాలి

## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ – కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**వేముల మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేయాలి,విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు.భారత దేశ మాజీ ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం )వేడుకలు వేముల మండలం లోని స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల సరోంచ్ సాకే రామంజనమ్మ పాల్గొన్నారు.ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సర్పంచ్ రామంజనమ్మ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేయాలనీ,విద్యార్థిని విద్యార్థులు కేవ లం చదువుకే అంకితం కాకుండా దేశ భవిష్యత్తుకు మార్చే టట్లు గా ఎదగాలి అన్నారు.మంచి విద్యతోపాటు మంచి నడవడికను కూడా విద్యార్థులు అలవాటు చేసుకు న్నప్పుడే మంచి పౌరులుగా రాణించగలుగుతారని పేర్కొన్నారు,అనంతరం బాలల దినోత్సవం సంద ర్భంగా ఏర్పాటు చేసిన అటల పోటీలలో గెలుపొ ందిన వారికి బహుమ తులను సిబ్బందితో కలిసి అందజేశారు.అంతకు ముందు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సర్పంచ్ సాకే రామం జనమ్మా లను పాటశాల సిబ్బంది ఇంఛార్జి ప్రిన్సిపల్ మేరీ,భార్గవి లు ఘనంగా సన్మానించి,అలాగే నెహ్రూ కి ఎంతో ఇష్టం అయిన గులాబీ మొక్కను వారు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్వేత, నాగేశ్వరమ్మ, సునీత, సులోచన, బ్రహమర, గంగాదేవి,సుందరమ్మ, భవానీ,శేహనాజ్, మనో హరి, రామ లక్ష్మీ, భార్గవి,తదితరులు పాల్గొన్నారు



# జవహర్ లాల్ నెహ్రూ జయంతి

### కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యుడుకేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** భారత దేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు, పండిత్‌జీగా ప్రాచుర్యం పొందిన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి మూలపురుషుడు జవహర్ లాల్ నెహ్రూ అని పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్ లు అన్నారు.జవహర్ లాల్ నెహ్రు 134 జయంతి సందర్భంగా మంగళవారం జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలసి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబరు 14న జరుపుకునే బాలల దినోత్సవాన్ని 'బాల్ దివాస్' అని కూడా అంటారని వారు అన్నారు. భారతదేశంలో దీనిని నవంబర్ 20, 1956న 'యూనివర్సల్ చిల్డ్రన్స్ డే' రోజున జరుపుకోవడం ప్రారంభమైందని కానీ 1964లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం అది నవంబర్ 14కి మారిందని ఆయన అన్నారు. బాలల హక్కులు, సంరక్షణ, విద్యపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వారు అన్నారు. భారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లల పట్ల ప్రేమ, ఆప్యాయత అమితమైందిని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నవంబర్ 14, 1889న జన్మించారన్నారు. భారతదేశానికి అత్య ధిక కాలం ప్రధానిగా నాయకత్వం వహించిన మొదటి ప్రధానమంత్రి ఆయన పుట్టినరోజును భారతదేశంలోఒక పండుగలా జరుపుకుంటు న్నా రని వారు అన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన రాజకీయ జీవితానికి మాత్రమే కాకుండా, పిల్లలలో తన జీవితం ముడిపడి ఉందిని, జవహర్‌లాల్ నెహ్రూనుపిల్లలుచాచానెహ్రూఅనిముద్దుగాపిలిచే వారన్నారు. ఎందుకంటే వారు ఆయనను గౌరవిస్తారు, ప్రేమిస్తారు చాచా నెహ్రూకు కూడా పిల్లలంటే చాలాఇష్టంఅని వారు అన్నారు. నెహ్రూజీ ఎప్పుడూ పిల్లలుమధ్యఉండేందుకుఇష్టపడేవారని, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత పండిట్ నెహ్రూ బాలలు, యువత కోసం చాలా మంచి కార్యక్రమాలు చేసి యువత భవిషత్ కు బంగారు బాటలువేసారనివారుఅన్నారు. అనంతరం అక్కడున్నపిల్లలకుపెద్దలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోకులయప్ప,వెంగల్ రెడ్డి పాల్గొన్నారు.

## పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి

### – ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.కరుణాకర్ రెడ్డి




**వేంపల్లె మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి అందించాలని కడప నగర ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.కరుణాకర్ రెడ్డి సూచించారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నందు ప్రిన్సిపాల్ ముబీనా ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ లకు దూరంగా ఉంటూ.. విద్యపై దృష్టి సారించాలని కోరారు. తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసి, ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ దేశానికి అందించిన సేవల గురించి విధ్యార్థులకు వివరించారు. అనంతరం విధ్యార్థులు చేసిన వివిద సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే ప్రిన్సిపాల్ ముబీనా మాట్లాడుతూ పండిట్ నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవాన్ని ప్రతి ఏటా నవంబర్ 14 న నిర్వహించడం జరుగుతుందని, వీఆర్ ఫ్యూచర్ ఆఫ్ దీ నేషన్ థీమ్ పేరుతో విధ్యార్థులచే వివిధ కార్యక్రమాలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డైరెక్టర్ డాక్టర్ అన్వరుల్ హాక్, ఉపాధ్యాయులు ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బాబు షూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ

### మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ప్రజాసంక్షేమమే టిడిపి ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటి కార్యక్రమంలో భాగంగా 12వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 18వవార్డు జిన్నరోడ్డులో ఇంటింటికి వెళ్లి నేరుగా ప్రజలను కలిశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ మానిపెస్టోలోని పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి సంక్షేమం అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ పాములేటి నరసింహులు , జిన్నరోడ్డు బ్రదర్స్ మహమ్మద్ హుస్సేన్, జిలాని, షఫీ, షేక్ వల్లి, దాదా, మహమ్మద్ తౌఫిక్, వల్లి, గఫార్, షామిర్, అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ నీ ఆయుధమైతే విజయం నీకు బానిస అవుతుంది



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు నేటి సమాజంలో విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించినట్లయితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు వస్తుంది."శ్రమ నీ ఆయుధమైతే విజయం నీకు బానిస అవుతుంది" అని కలసపాడు సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బాలల దినోత్సవ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులతోమాట్లాడుతూ,కృషి,పట్టుదల,క్రమశిక్షణ,ఉంటే ఏమైనా సాధించవచ్చని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు వినయ విధేయతలు కలిగి ఉండే విధంగా జీవించాలని అన్నారు. ఈరోజు మన భారత మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన శుభ సందర్భంగా దేశమంతా నవంబర్ 14 బాలల దినోత్సవ దినంగా కొనియాడుతున్నారు. వీరికి పాఠశా లలో ఆటలు పోటీలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేసిగెలుపొందినవారికిబహుమతులనుకూడాపంచారు. ఈ కార్యక్రమంలోపిఈటిలుపార్టీముండ్లపాటిప్రసాద్ రావు, కోమలా మేరి, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, స్పోకెన్ ఇంగ్లీష్ మాస్టర్ రమేష్, వినీత్ పాల్గొన్నారు

## ఎస్ఆర్ఐటి కళాశాలలో గెస్ట్ లెక్చర్



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక కొత్త పంచాయతీలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగం తిరుచిరాపల్లి ప్రొఫెసర్ డాక్టర్ సరేష్ కుమార్ రెడ్డి, బిటెక్ ఫైనలియర్ ఈసిఈ విద్యార్థులకుఎక్స్ ప్లోరింగ్ ది సివరీజి బిట్వీన్ కంప్యూటర్ ఆర్కిటెక్చర్ అండ్ ఎఫ్. పి. జి. ఏ – ఇంప్లిమెంటేషన్" అనే అంశం పైన గెస్ట్ లెక్చర్ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భముగా ఈసిఈ హెచ్ఓడి డాక్టర్ శివ మాట్లాడుతూ బిటెక్ కంప్లీట్ అయిన వారు ఎక్కువగా సాఫ్ట్వేర్ వైపు వెళ్ళడానికి ఆసక్తి చూపుతున్నారని, ప్రస్తుతం సాఫ్టవేర్ మార్కెటింగ్ లో అనిస్థితి నెలకొందని, ఈసిఈ సబ్జెక్ట్ లో అడ్వాన్స్‌టెక్నాలజీద్వారాఅనిచ్చితినిఅధిగమించి సాఫ్ట్వేర్ రంగంలో ముందుకు దూసుకుపోయేందుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమము కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమారరెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, ఈసిఈ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్యమాత ప్రతిష్టోత్సవం



**బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:** ఆరోగ్యమాత మనందరిని సకల కీడులు , అపాయములు అనారోగ్యాల నుండి నిత్యం కాచి కాపాడుతుందని, ఆతల్లి మన కుటుంబాలకు రక్షణగా నిలుస్తుందని,కడప మేత్రాసన అపోస్తులిక పాలన అధికారి రెవ"బిషప్ డా. గాలి బాలి అన్నారు.బద్వేల్ దగ్గర ఉన్న ఎల్లుగారి పల్లెలోఆరోగ్యమాత స్వరూపాన్ని, మంటపాన్ని ప్రారంభించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయనకు స్థానిక గ్రామంలోని గురువు రెవ ఫాదర్ సల్లా మనోహర్, గ్రామస్తులు జిల్లాలోని గురువులు మఠకన్నెలు అంగరంగ వైభవంగా మేళతాళా లతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా డా గాలి బాలి మాట్లాడుతూ,ఎల్లు గారి పల్లె గ్రామం నుండి గురువైన సల్ల మనోహర్ ను ఆయన సేవలను అభినందిస్తూ మరియ తల్లి సేవలో వివిధ ప్రాంతాలలో దేశాలలో సేవలు చేస్తున్నారని ఆయన జన్మస్థలమైన ఎల్లుగారి పల్లెలో మరియ తల్లికి కృతజ్ఞతగా ఒక మంటపాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలందరికీ దీవెనకరమని ఈ ప్రాంత ప్రజలకు ఆ మేరీమాత రక్షణగా నిలుస్తుందని ఆయన తెలి పారు.సల్ల మనోహర్ మాట్లా డుతూ, స్వగ్రామంలో మరియ తల్లి మంటపాన్ని నిర్మించడమన్నది తల్లి నా ద్వారా జరిపించిన గొప్ప కార్యమని అత్యంత తక్కువ రోజులలో ఈ పనిని పూర్తి చేయడం మరియ తల్లికే సొంతమని మండపాన్ని నిర్మించుటకు నాకు అనుమతులు మంజూరు చేసిన బిషప్ రెవ"డా.గాలి బాలి తండ్రి కి కృతజ్ఞతలు తెలిపారుమా ఆహ్వానాన్ని మన్నించి గౌరవ అతిథులు గా సుదూర ప్రాంతాల నుండి వయసును కూడా లెక్క చేయక కార్యక్రమానికి విచ్చేసిన బిషప్ రెవ"డా.గాలి బాలి,నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, బద్వేలు ఎమ్మెల్యే డా"సుధా, స్థానిక విచారణ గురువు రెవ టి.రమేష్,కడప, పోరుమామిళ్ల, పొద్దుటూరు డీన్ కు సంబంధించిన ఎండి ప్రసాదరావు,జాలా విజయభాస్కర్,విజయబాబు,జిల్లాలోని వివిధ గురువులకు అమ్మగార్లకు క్రైస్తవ కతొలిక విశ్వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.





## పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశామని ఎంఈఓ శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల హాజరు, పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంఈఓ శంకరయ్య మాట్లాడుతూ సిద్దవటం మండంలోని కనుమలోపల్లి, భాకరాపేట, సిద్దవటం దిగువపేట గాంధీవీధిలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశామన్నారు. గాంధీవీధిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించామన్నారు. భోజనాలు బాగున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతేగాకుండా విద్యా కమీషనర్ డిశంబర్ లో జిల్లాకు వస్తున్నారన్నారు. కావున పాఠశాలలోని రికార్డులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు లెసెన్ ప్లాన్ టీచ్చర్స్ డైరీని తప్పక రాయాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరచాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డి.వి.ఎస్. ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రాకు జగనన్నే ఎందుకు కావాలిపై అవగాహనా సభ



**కలసపాడు మేజర్‌న్యూస్:** 'ఆంధ్ర ప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉందని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పేర్కొన్నారు. కలసపాడు మండలం లోని తెల్లపాడు గ్రామంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి ఆధ్వర్యంలో తెల్లపాడు గ్రామసచివాలయం ఆవరణములో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మీ తెల్లపాడు పంచాయతీ కి జగన్ అన్న నేరుగా మీ అకౌంట్లో అనేక పథకాల ద్వారా 22 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు జగనన్న తొమ్మిది నవరత్నాలు పెట్టి అందులో లేనివి కూడా ఎన్నో పథకాలను అమర్చి మీకు లబ్ధి చేయడం జరిగింది. ఆయన మాట ఇచ్చాడంటే మాట తప్పకుండా నెరవేరుస్తాడు ..అదే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల పిల్లలు కూడా మంచిగా చదువు కోవాలని డాక్టర్లు ఇంజనీర్లు మంచి ఉన్నతమైన పదవుల్లో ఉండాలి అని ప్రతి పేదవాడి పిల్లాడు గొప్పవాడు కావాలి ఆలోచనతో ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. గత ప్రభుత్వము చేసిన అభివృద్ధి గురించి జగనన్న ప్రభుత్వంలో వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి గురించి వ్యత్యాశలతో మాట్లా డుతూ ప్రతిపక్షాలపై విరుచుకుపడడం జరిగింది. ప్రతి అక్క చెల్లెమ్మ ముఖంలో చిరునవ్వులు కల్పిం చాలని ఇన్ని పథకాల ద్వారా అభివృద్ధి చేకూర్చు న్నారు అని ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా పంచాయతీలోని కొన్ని సమస్యలు గురించి మాజీ సర్పంచి కడప రమణారెడ్డి ఎమ్మెల్సీ కి వివరించడం జరిగింది వాటిని తక్షణమే పరిష్కారం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తెల్లపాడు గ్రామం నందు వైయస్సార్ విగ్రహం దగ్గర వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఆవిష్కరణ జరపడం జరిగింది. మరియు గృహ సారదులు వాలంటీర్లకు జగనన్న కిట్టును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కలసపాడు మండల నాయకులు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి , ఎంపీడీవో మహబూబ్బి మండల అధ్యక్షురాలునిర్మల నారా యణ వైసీపీ నాయ కులు నారాయణ, గురివిరెడ్డి, ఉప మండల అధ్యక్షులు అన్నా రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ కన్వీనర్ చిత్త రాజ శేఖర్ రెడ్డి సుధా రామకృష్ణారెడ్డి సుబ్బరాయుడు , సర్పంచ్ లైసెమ్మ, మాజీ సర్పంచి కడప రమణారెడ్డి దేవసాని నారాయణ రెడ్డి ఎంపీటీసీ నారాయణ రెడ్డి అంబవరం కొండారెడ్డి మండల అధికారులుసచివాలయం సిబ్బంది వాలంటరీలు సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు ముఖ్య నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఈ సిఎం జగన్ మాకొద్దు

## బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు ఈ సీఎం జగన్ మాకొద్దు అంటున్నారు ప్రజలు టీడీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శిం చారు. జగన్ ఏపీ సీఎం అయ్యి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నది కూలగొట్టడమే తప్ప అభివృద్ధి చేసిన సందర్భాలు ఎక్కడా లేవని.. అదేవిధంగా చెప్పిన ప్రతి మాటను తుంగలో తొక్కి నా వ్యక్తి ఎవరూ అంటే భారతదేశంలో మొట్టమొదటి వ్యక్తి సీఎం జగన్ అనే ఆంధ్ర ప్రజల ముక్తకంఠంతో అంటున్నారు. ఆంధ్ర ప్రజలు కట్టిన పన్నులతో జగన్ ఇష్టం వచ్చినట్టు విలాసవంతమైన జీవనాన్ని అనుభవిస్తూ ఆంధ్ర రాష్ట్రానికి అప్పులపాలు చేసిన వ్యక్తి సీఎం జగన్ అదేవిధంగా రాష్ట్రానికి నాలుగున్నర సంవత్సరాలనుంచి రాజధాని లేని రాష్ట్రంగా తయారుచేశాడు సీఎం జగన్.ఉద్యోగస్తులకు సిపిఎఫ్ అమలు చేస్తానని గద్దెనెక్కిన నాలుగున్నర సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తున్న వ్యక్తి సీఎం జగన్.. అదేవిధంగా మధ్య నిషేధమన్నాడు అదే మద్యం నుంచి అప్పులు తీసుకున్న వ్యక్తి రాష్ట్రాన్ని మధ్యప్రదేశ్గా తయారు చేసిన వ్యక్తి సీఎం జగన్ ఏపీ రైతులకు జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు ను కేంద్రం సంబంధం లేకుండా రాష్ట్ర నిధులతోనే నిర్మిస్తానని చెప్పి ఇప్పటికీ 4/నర సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు పూర్తి చేయలేని వ్యక్తి సీఎం జగన్గత టిడిపి ప్రభుత్వంలో పెట్టుబడులు పెట్టిన వ్యాపారస్తులు ఇతర రాష్ట్రాలకు పారిపోయేటట్టు చేసిన వ్యక్తి సీఎం జగన్.రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తిని ప్రతి ఉద్యోగస్తులు ప్రతి నిరుద్యోగిని ప్రతి అక్క చెల్లెలు ప్రతి వర్గాన్ని మోసం చేసిన వ్యక్తి సీఎం జగన్. ఏపీని అప్పుల ఊబిలో నెట్టి 20 సంవత్సరాలు వెనక్కి నెట్టిన వ్యక్తి సీఎం జగన్... అందుకే రాబోయే 20 24 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించడానికి రాష్ట్ర ప్రజలు కంకణం కట్టుకు న్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్. పార్లమెంట్‌బీసీ కార్యనిర్వ కార్యదర్శి పి సుబ్బరాజు, నాయి బ్రాహ్మణ జిల్లా కార్యదర్శి మహేష్ కుమార్ తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నవరత్నాలు

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వల్లూరు మండల వైసీపీ కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని వల్లూరు మండల వైసీపీ కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు, మండల పరిధిలోని దుగ్గాయపల్లి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు, గ్రామంలో జెండాను ఆవిష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రజలందరికీ ఎన్నో పథకాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. జగనన్న మా నమ్మకం నువ్వే నన్న విధానాన్ని ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్ ను అతికించి వారికీ అవగాహన కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో సస్యశ్యామలంగా ఉండే పరిపాలన విధానంపై టీడీపీ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎవరూ ఎన్ని పన్నాగాలు చేసినా రానున్న ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారం చేపడుతుందని అన్నారు,ఈకార్యక్రమంలోఇన్చార్జిఎంపీడీవోప్రసాద్,జడ్పిటిసి వెంకట సుబ్బయ్య, రాష్ట్ర వైసిపి యూత్ జనరల్ సెక్రటరీ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీశివకుమార్ రెడ్డి , చంద్ర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు నాకు అన్ని అర్హతలు ఉన్నాయి

## - కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా

## - కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధమని కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి అన్నారు. మంగళవారం పత్రికా ముఖంగా సమాచారం తెలియజేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు నాకు అన్ని అర్హతలు ఉన్నాయి. అన్నిటికీ మించి పీసీసీ చీఫ్ గిడుగు గిడుగు రుద్రరాజు , పీసీసీ మీడియా చైర్మెన్ తులసి రెడ్డి , అలాగే జంగా గౌతమ్ , గుండ్లకుంట శ్రీరాములు , నజీర్ అహ్మద్ , వంటి నాయకుల, ప్రజల ఆశీస్సులు కూడా ఉన్నాయి అన్నారు. వీరందరి ఆదేశాల మేరకే క్రియాశీలక సభ్యుడిగా కొనసాగుతున్నాను అని ఆయన తెలిపారు. ఇప్పటికే పులివెందుల నియోజకవర్గ పరిధిలో చాలామందిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం జరిగిందని, పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా అన్నారు. ఇంకా అనేకమంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులైకాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. వీరందరినీ తులసి రెడ్డి సమక్షంలో చేర్పించాలన్నదే నా ఆకాంక్ష అన్నారు. పులివెందులలో త్వరలో భారీ ర్యాలీ నిర్వహించాలని ఆలోచిస్తున్నాను. పెద్దల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమే అని ఆయన అన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ పెద్దలుఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా అన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్




**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీల పరిధిలోని అర్హులైన తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళల కు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తాం అని వేముల మండలం లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి శివ శక్తి ఇండియన్ గ్రామీణ్ విత్రాక్ ప్రొప్రైటర్ చాగలేటి భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రొప్రైటర్ చాగలేటి భాస్కర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ ను తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు అందిస్తాం అని పూర్తి గ అన్ని ఉచితం అని గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ పైపు స్టవ్ తో కలిపి అందిస్తాం అన్నారు. గతం లో గ్యాస్ కనెక్షన్ తీసుకోకుండా ఉండాలి అని అన్నారు.గ్యాస్ కనెక్షన్ కోసం కావలసిన డాక్యుమెంట్స్ఆధార్‌కార్డు,తెల్లరేషన్‌కార్డు,రెండుపాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, తీసుకొనితమకార్యాలయం వద్ద సంప్రదించాలని కోరారు.మరిన్ని వివరాలకు నంబర్లను 80088 00576, 9440727042 సంప్రదించాలని అన్నారు.

# నేడే బాల్య వివాహాల నిషేధంపై అవగాహన

## - ఎంపీడీవో గంగయ్య యాదవ్

కలికిరి మేజర్ న్యూస్ :నేడు బాల్య వివాహాల నిషేధం పై అవగాహన సదస్సు జరుగుతుందని కలికిరి మండల అభివృద్ధి అధికారి గంగయ్య యాదవ్ తెలిపారు.బుధవారంఉదయం 10:30 ల కు మండల అభివృద్ధి కార్యాలయం నందుసమావేశభవనంలోఈకార్యక్రమంజరుగునని మండలంలోని ప్రజాప్రతినిధులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొనవలసిందిగా కోరారు.

# ఘనంగా బాలలదినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణం రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం బాలలదినోత్స వేడుకలలో భారత తొలిప్రధాని జవహర్లాల్ 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుట్టపర్తి సాహితరీత్ కార్యవరి,కడపజిల్లారచయితలసంఘం ప్రధానకార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ,విశ్రాంతఉపాధ్యాయులుమునిభాస్కర్‌రాజు, వెంకటేశులు ముఖ్య అతిథులుగా విచ్చేసి. పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాటమాట్లాడుతు నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.ఆయన పుట్టినరోజునబాలలదినోత్సవంగా ప్రతిసంవత్సరం జరుపు కుంటున్నామన్నారు.ఈకార్యక్రమంలోవిశ్రాంతవైమానికదళఇంజనీర్ వెంకట కొండయ్య సోముల వారిపల్లె పంచాయతీ కార్యదర్శి హరినాథ్, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, రవిచంద్ర, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# కలసపాడులో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్...

**కలసపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడులో పోలీస్ స్టేషన్ ఆవరణలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లుకు అవగాహన కార్యక్రమం లో భాగంగా మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కలసపాడులో పోలీస్ స్టేషన్ ఆవరణంలో రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ యువత చెడు మార్గాలను విడిచిపెట్టి సన్మార్గంలో నడవాలని తెలిపారు సంఘ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లయితే మీ భవిష్యత్తును వేరే పాడు చేసుకున్న రైతారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్సై నాగ మురళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మంచి జరిగితేనే ఓట్లు వేయండి

**కమలాపురం మేజర్ న్యూస్ :** జగనన్న ప్రభుత్వం ద్వారా మీకు మంచి జరిగితేనే ఓటు వేయాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం పెద్దచెప్పలిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దచెప్పలి సచివాలయం పరిధిలో రూ.20.40 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. అలాగే రూ.2.53 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. మరిన్ని పనులు చేయాల్సి ఉందని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తా మన్నారు. జగనన్న నాలుగు న్నరేళ్ల పాలనే ఆయన పనితీరుకు గీటు రాయి అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం అభివృద్ధి, సంక్షేమం లను పరుగులు పెట్టించిన జగనన్న సంక్షేమ ప్రదా తగా నిలిచారన్నారు. చంద్రబాబు హయాంలో కరోనా లేదని, బడ్జెట్ ఉన్నప్పటికి రాష్ట్ర ప్రజలకు ఏమీ చేశారో చాప్పాలని నిలదీ శారు. 2014 ఎన్నికల్లో వేల హామిలిచ్చి అధికారం లోకి వచ్చి అనంతరం అవన్నీ గాలికొదిలేశాడ న్నారు. అదే ఇప్పుడు మన జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు చెప్పినవన్నీ నెరవేర్చి మంచి పరిపాలన అంది స్తున్నాడని మళ్లీ మనం జగనన్నను గెలిపించు కోవాల్సినబాధ్యతమనందరి పైన ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు ఉత్తమ రెడ్డి, డీసీసీబీ వైస్ ఛైర్మన్ రాజుపాళెం సుబ్బారెడ్డి. మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎన్సీపుల్లారెడ్డి,వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ శేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మర్రి సుబ్బన్న, స్థానిక నాయకులు చిన్ని, చంటి, చంద్రపాల్, మహ్మద్ గౌస్, బూత్ కమిటీ మెంబర్లు, వలంటీర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు..



# జగనన్న విద్య ,వసతి దీవెనకు ఉమ్మడి బ్యాంకు ఖాతా..



**కడప మేజర్న్యూస్ :** ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నమెంట్ సాంఘిక సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు మెమో నంబర్ 2265028/ 2023-1, తేదీ 10-11-2023 ఉత్తర్వుల ద్వారా జగనన్న విద్య మరియు వసతి దీవెన పథకానికి అర్హులు అయి డిగ్రీ పీజీ డిప్లమా ప్రొఫె షనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లులు ఖాతాలలో జమ అవుతున్న నిధులు ఇకపైన ప్రతి విద్యార్థి వారి తల్లుల కొత్త ఉమ్మడి ఖాతా నందు జమ చేస్తున్నట్లుగా ఇందుకుగాను ఉమ్మడి బ్యాంకు అకౌంట్ చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు వీరిలో ఫైనల్ ఇయర్ 2022-2023 వ సంవత్స రము విద్యార్థులు మరియు ఎస్సీ విద్యార్థులకు మినహాయింపు ఇవ్వడము అయినది. కొత్త జాయింట్ బ్యాంక్ అకౌంట్ తెరుచుటకు సంబంధించి ఈ క్రింది విధముగా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. కొత్త జాయింట్ అకౌంట్ చేసుకొనుటకు బ్యాంకులకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. ఈ అకౌంట్ జీరో బ్యాలెన్స్ అకౌంట్. జాయింట్ అకౌంట్ నందు విద్యార్థి మొదటి అకౌంట్ హోల్డర్ అయ్యి రెండవ అకౌంట్ హోల్డర్ విద్యార్థి తల్లి అయి ఉండాలి. తల్లి మరణించినట్లయితే తండ్రితో జాయింట్ అకౌంట్ చేసుకోవాలి. తల్లి తండ్రి ఇద్దరు లేనట్లయితే గార్డియన్ తో అకౌంట్ చేసుకోవాలి. అకౌంట్ కొరకు విద్యార్థి మరియు తల్లి యొక్క 4 పాస్పోర్ట్ సైజు ఫోటోలు ఇద్దరి ఆధార్ కార్డు కాపీలను బ్యాంకు కి సమర్పించవలసి ఉంటు ంది. అంతేకాకుండా తల్లి యొక్క ఆధార్ వివరములను కేవలం అడ్రస్ కొరకు మాత్రమే బ్యాంకు సిబ్బంది ఉపయోగించాలి తప్ప అకౌంట్ నందు లింక్ చేయకూడదు. ఆధార్ కార్డు నందు పుట్టిన తేదీ సరిగా పొందు పరిచినట్లు అయితే తేదీ కొరకు స్టడీ సర్టిఫికెట్ను సమర్పించాలి. స్టూడెంట్ కాలేజీ ఐడి కార్డును కూడా పొందుపరచాలి ఉమ్మడి బ్యాంకు ఖాతా చేసుకున్న ఎడల ఆ అకౌంట్ కాపీని సచివాలయంలో ఇచ్చి నవశకం పోర్టల్ నందు బ్యాంకు డీటెయిల్స్ అప్లోడ్ చేయించుకోవాలి. ఈ ఉమ్మడి అకౌంట్ కు ఎటువంటి డెబిట్ కార్డ్ సదుపాయము నెట్ బ్యాంకింగ్ సదుపాయము ఉండకూడదు ఇంతకు మునుపే ఉన్నట్లయితే ఈ సదుపాయాలను క్యాన్సల్ చేసుకోవాలి. ఈ అకౌంట్ ఓపెనింగ్ ప్రక్రియ ఈనెల 24వ తేదీ లోపు పూర్తి చేయాలి.

## కృతిక దీపోత్సవానికి నెయ్యి వితరణ




**కమలాపురం మేజర్న్యూస్ :** కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ జయ వారాహి ఫౌండేషన్ తరపున అరుణాచలం కార్తీక మాస పౌర్ణమినాడు అరుణాచలంలో నిర్వహించే కృతిక దీపోత్సవంకి భారీగా నెయ్యి వితరణ కార్యక్రమం ప్రారంభం అయింది, అందులో భాగంగా తొలి రోజుననే 500 కేజీల నెయ్యి వితరణ చేశారు, అందులో 200 కేజీల నెయ్యి కోసం సహకరించిన సురేష్ భారత రాష్ట్రపతి ఓ ఎస్ డికి, శ్రీ జయవారహి ఫౌండేషన్ వారు ధన్యవాదములు తెలిపారు..

# చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి...

### మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించు కోవాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. మంగళవారం స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయం నందు బాలల దినోత్సవం వేడుకలు నిర్వహి ంచారు. ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి భవిత కేంద్రం నిర్వాహకులు సంగీత లక్ష్మి, ఆప్కాబ్ పర్సన్ ఇంచార్జ్ మల్లెల ఝాన్సీరాణి, తదితరులు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా మున్సిపల్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్యం నుండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకుని వారి జీవితాధారంగా ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్, భవిత కేంద్రం నందు బాలల దినోత్సవం సందర్భంగా జిరాఫీ చెస్ పోటీలు నిర్వహించి, బహుమతి ప్రదానం చేస్తున్నామ న్నారు. మానసిక దివ్యాంగులైన చిన్నారులు కార్యక్రమంలో పాల్గొని బహుమతులు సాధించడం తమకు ఆనందకరమన్నారు. ఆప్కాబ్ పర్సన్ ఇంచార్జ్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు క్రీడలు, చదువుకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపిఈ గ్రంథాలయ అధికారి గంగాధర రెడ్డి, రోటరీ క్లబ్ పాలక వర్గ సభ్యులు, రోటేరియన్లు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపండి

### కడప నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రెడ్డప్ప మాధవి

**కడప మేజర్ న్యూస్ :** ఒక్కసారి అవకాశం అని అధికారంలోకి వచ్చి, నాలుగున్నర ఏళ్లుగా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపాలని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప మాధవి 36వ డివిజన్ సాయి పేట హరిజనవాడలో మంగళవారం నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు చెప్పారు. స్థానిక మహిళలు విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, నీటి కోసం అవస్థలు పడుతున్నామని, వీధి దీపాలు వెలగడం లేదని, స్థానిక వాలంటరీ కి చెప్పిన పట్టించుకోవడంలేదని రెడ్డప్ప మాధవి ముందు ఆవేదనలు వెల్ల ఘక్కారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో విద్యుత్ బిల్లులు ఎంత వచ్చేవని, ఇప్పుడు వేళల్లో విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. విద్యుత్తు అవసరానికి వినియోగించిన అధిక విద్యుత్ వినియోగం పేరుతో రేషన్ కార్డు తొలగింపు, పింఛన్ తొలగింపు దుర్మార్గానికి ఈ ప్రభుత్వం పాల్పడు తుందని తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. వైకాపా ప్రభుత్వానికి ప్రజా సంక్షేమంపై ఏమాత్రం చిత్తశు ద్ధి లేదని ఆమె విరుచుకుపడ్డారు. కారు ఉంటే పింఛన్కట్,ఇలా ఏదో ఒక రకంగా ప్రజా సంక్షేమ పథకాలనుపేదలకుదూరంచేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. 2017లో ప్రధా నమంత్రిఆవాజ్ పథకం కింద నివాసాలు నిర్మాణం అయితే, వాటికి తమవిగా వైకాపా నేతలు పలకలు వేయించడం సిగ్గుచేటు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం తోనే ప్రజా సమస్యలు పరిష్కరి ంపబడతాయని,ప్రజలుగ్రహించారన్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపికి ప్రజలు విజయం చేకూరుస్తాం న్నారు. ముందుగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీకరపత్రాలనుపంపిణీచేసి, పథకాల వివరా లను సవివరంగా ప్రజలకు ఆమె వివరించారు.

## ముండ్లపల్లిలో "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ"



**చెన్నూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ముండ్లపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం సాయంత్రం కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి పుత్తా నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు అల్లాడు రాజశేఖర్ రెడ్డి,యమల మణికంఠ ఆధ్వర్యంలో "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. జగన్కు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ బలహీన వర్గాల సంక్షేమంపై లేదని ప్రజలకు వివరించారు. ప్రతి నివాసానికి వెళ్లి ప్రజలతో మాట్లాడి చంద్రబాబు భవిష్యత్తుకుగ్యారెంటీలోపేర్కొన్నరు. అంశాలను తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే గా పుత్తా నరసింహా రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుక్కన తిలక్ ,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిదండ్ల గ్రామంలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాటి రమాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడమే ఈ కార్యక్రమం అలాగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన పథకాలన్నీ నెరవేర్చారు అలాగే కొన్ని కొత్త పథకాలు కూడా ప్రజలకు అందించారు అందుకే వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులు,ప్రజలు,అందరూ కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పథకాలగురించి ప్రజలకు తెలియజేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయాలన్నదే ఈ కార్యక్రమం అని తెలియజేశారు. అలాగే వెల్లిదండ్ల బస్టాండ్ సమీపాన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిసంబరాలుచేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో లింగాలమండలనాయకులు,మాజీఎంపీపీ సుబ్బారెడ్డి, బాబుల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నాగేందర్ రెడ్డి,సింగల్ విండ్ శ్రీనివాసులు రెడ్డి,కార్యకర్తలు, గ్రామప్రజలుతదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








కడప నగరంలో నీ 27వ డివిజన్ కు చెందిన కటిక మహబూబ్ పీర్ ను శ్రీనివాస రెడ్డి స్వగృహం లో పార్టీ కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి అహ్వానించిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి